మా కలం.. మీ గళం..

RNI : APTEL/ 2017/74310

# మన గళం

దిన పత్రిక

పబ్లిషర్స్ : ఆంధ్రప్రదేశ్, తెలంగాణ ఎడిటర్ : నంద కిషోర్ సంపుటి : 08 సంచిక : 137 శుక్రవారం 07 - 11 - 2025 పేజీలు: 8 వెల: 4

## ఓట్ల దోపిడీపై రాహుల్ పిలుపు ఘనవిజయం



2 లో..

# దేశాన్ని బలమైన ఆర్థిక శక్తిగా నిర్మిద్దాం

- స్వదేశీ ఉత్పత్తులకు ప్రాధాన్యతనిద్దాం
- వికసితభారత్ లక్ష్యంగా ముందుకు సాగుతాం
- ప్రధాని మోడీ కలలు నిజం చేద్దాం
- ఏపీ ఎడ్యుకేషన్ అండ్ వెల్ఫేర్ ఇన్ ఫ్రాస్టక్చర్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ నగరూరు రాఘువేంద్ర పిలుపు



మనగళం, పాణ్యం : దేశాన్ని బలమైన ఆర్తిక శక్తిగా నిర్మించేందుకు ప్రతిఒక్కరూ స్వదేశీ ఉత్పత్తులకు ప్రాధాన్యతనివ్వాలని ఏపీ ఎడ్యుకేషన్ అండ్ వెల్ఫేర్ ఇన్ ఫ్రాస్టక్చర్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్, బీజేపీ పాణ్యం మండల ఇన్ చార్జ్ నగరూరు రాఘవేంద్ర పిలుపునిచ్చారు. వికసితభారత్ లక్ష్యంగా ముందుకు సాగుదామని, ప్రధాని మోడీ కలలు నిజం చేద్దాం అని విన్నవించారు. నగరూరు రాఘవేంద్ర ఆధ్వర్యంలో గురువారం ఆత్మనిర్భర్ భారత్ లో భాగంగా పాణ్యం మండల ప్రవాస్ యోజన కార్యక్రమాన్ని మండల కేంద్రం పాణ్యంలో బీజేపీ నాయకులు నిర్వహించారు. పాణ్యం మండలం బీజేపీ అధ్యక్షుడు రాజశేఖర్, మాజీ జిల్లా జనరల్ సెక్రటరీ కోటి యాదవ్, కర్నూలు జిల్లా నాయకులు దిలీప్ శర్మ, రామభద్ర, రవికుమార్, సలాం, కార్యకర్తలతో కలిసి నగరూరు రాఘవేంద్ర పాణ్యంలో విస్త-తంగా పర్యటించారు. ఇంటింటికీ వెళ్లి ప్రజలతో మాట్లాడారు. ఇళ్లకు ప్రతి ఇంటా స్వదేశీ -ఇంటింటా స్వదేశీ స్టిక్కర్లను అతికించారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను వివరించారు. స్వదేశీ ఉత్పత్తులను పెంచేందుకు ప్రధాని మోడీ అమలు చేస్తున్న పథకాలను ఈ సందర్భంగా వివరించారు. దేశ ఆర్థిక పటిష్టంగా ఉండేందుకు మనవంతు స్వదేశీ వస్తువును వినయోగించాల్సిన అవసరం ఉందని విశదీకరించారు.



ఈసందర్భంగా ఏపీ ఎడ్యుకేషన్ అండ్ వెల్ఫేర్ ఇన్ ఫ్రాస్టక్చర్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్, బీజేపీ పాణ్యం మండల ఇన్ చార్జ్ నగరూరు రాఘవేంద్ర మాట్లాడుతూ ఒక దేశం ఎంత తక్కువగా ఇతరులపై ఆధారపడితే అది అంత స్వతంత్రంగా వ్యవహరించ గలుగుతున్న ప్రధాని నరేంద్ర మోడీ సంకల్పాన్ని నిజం చేసేందుకు స్వదీశీ వస్తువులను విరివిగా వాడాలని కోరారు. ప్రజలు స్వదేశీ వస్తు వినియోగాన్ని ప్రోత్సహిస్తూ "ఓకల్ ఫర్ లోకల్ " నివాదంతో ముందుకు సాగితే మన దేశంలో నూతన పరిశ్రమలు వస్తాయని, యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయని పేర్కొన్నారు. కార్యక్రమం ఏదైనా స్వదేశీ అంశమే మనకు గుర్తు రావాలని, మన ఉత్పత్తులకు మనం ప్రాధాన్యతనిస్తే సరిపోతుందన్నారు. మన అవసరం ఏదైనా దేశంలో తయారయ్యే వాటికే ప్రాధాన్యం ఇవ్వాలని, స్వదేశీ అంశం మన నిత్య జీవన విధానంగా మారాలని కోరారు. ఆర్థికంగా స్వయం సమృద్ధి సాధించినప్పుడే ఏ దేశమైనా అంతర్జాతీయ వేదికలపై తన వానిని బలంగా వినిపిం చగలదనే విషయాన్ని ప్రతిఒక్కరూ తెలుసుకోవాలని కోరారు. ఆపరేషన్ సిందూర్ కార్యక్రమంలో భారత సైన్యం సరిహద్దులను దాటి స్వదేశీ పరిజ్ఞానంతో దేశాన్ని కాపా డటమే కాకుండా శత్రువులను కోలుకోలేని విధంగా దెబ్బతీశామని, మనందరం స్వదేశీ మంత్రంతో స్వదేశీ వస్తువులను వినియోగించి భారత ఆర్థిక వ్యవస్థని పటిష్టపరిచాలని, దేశాన్ని బలమైన ఆర్థిక శక్తిగా నిర్మించాలని ఈ సందర్భంగా నగరూరు పిలుపునిచ్చారు.







## 270 మంది భారతీయుల స్వదేశ ప్రయాణం

- రాయల్ థాయ్ ప్రభుత్వ సహకారంతో ఇండియన్ ఎయిర్ ఫోర్స్ ప్రత్యేక విమానాలు
- సైబర్ మోసం కేంద్రాల్లో పనిచేసినట్లు ఆరోపణలు

మన గళం, న్యూఢిల్లీ : థాయ్‌లాండ్‌లోని మియావాడ్డీ (మయన్మార్ సరిహద్దు ప్రాంతం) నుంచి అక్రమంగా థాయ్ భూభాగంలోకి ప్రవేశించి అదుపులోకి తీసుకున్న 270 మంది భారతీయులను స్వదేశానికి తరలించారు. వీరిలో 26 మంది మహిళలు ఉన్నారు. బ్యాంకాక్‌లోని భారత రాయబార కార్యాలయం, చియాంగ్ మాయ్‌లోని భారత కాన్సులేట్ రాయల్

2 లో..

## రెవంత్ రెడ్డి ని కలిసిన రామోజీ గ్రూప్ చైర్మన్



మన గళం, హైదరాబాద్ : తెలంగాణ సీఎం ఎ. రేవంత్ రెడ్డి ని రామోజీ గ్రూప్ చైర్మన్ %డ% మేనేజింగ్ డైరెక్టర్ సీహెచ్ కిరణ్ మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వానించారు. ఈ నెల 16న జరగనున్న 'రామోజీ గ్రూప్ ఫౌండేషన్ డే' వేడుకల సందర్భంగా నిర్వహించే "రామోజీ ఎక్సలెన్స్ అవార్డులు" ప్రదానోత్సవానికి ముఖ్యమంత్రిని ప్రత్యేక అతిథిగా రావాలని కోరారు. సీఎంని ప్రగతిభవన్‌లో కలిసి వేడుకల ఏర్పాట్లు, కార్యక్రమ ప్రధానాంశాల గురించి కిరణ్ వివరించారు. రామోజీ గ్రూప్ సమాజం, మీడియా, విద్య, సేవారంగాల్లో చేస్తున్న సేవలను సీఎం అభినందించినట్లు సమాచారం.




## జగద్గిరిగుట్ట హత్య కేసులో వేగవంతమైన విచారణ

- తక్కువ సమయంలోనే నిందితుల అరెస్టు

మన గళం, హైదరాబాద్ : జగద్గిరిగుట్ట బస్టాప్ వద్ద నవంబర్ 05న జరిగిన దారుణ హత్య కేసును సైబరాబాద్ పోలీసులు వేగంగా ఛేదించారు. జగద్గిరిగుట్ట పోలీసులు, బాలానగర్ ఎస్ఓటీ బృందం సంయుక్తంగా పని చేసి, కేసులో ప్రమేయం ఉన్న నిందితులను స్విఫ్ట్‌గా గుర్తించి అరెస్టు చేశారు. పగలు పూట రద్దీ ప్రదేశంలో జరిగిన ఈ హత్య నగరవాసుల్లో ఆందోళన రేకెత్తించింది. సంఘటన సమాచారం అందిన వెంటనే పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని ఆధారాలను సేకరించి సీసీటీవీ ఫుటేజీలను విశ్లేషించారు. తక్కువ సమయంలోనే నిందితుల జాడను గుర్తించి, వారిని అదుపులోకి తీసుకుని ప్రశ్నించినట్లు పోలీసులు వెల్లడిం చారు. సైబరాబాద్ పోలీసుల ఈ వేగవంతమైన వ్యవస్థాపక స్పందనపై స్థానిక ప్రజలు అభినం దనలు వ్యక్తం చేస్తున్నారు మరిన్ని వివరాలను త్వరలో వెల్లడించనున్నట్లు అధికారులు తెలిపారు.

## పత్తి రైతుల ఇబ్బందులపై చర్యలు తీసుకోవాలి

- కేంద్రానికి లేఖ రాసిన మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు



మన గళం, అమరావతి : ఆంధ్రప్రదేశ్‌లో పత్తి రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ కేంద్ర టెక్స్టైల్ మంత్రి గిరిరాజ్ సింగ్‌కు రాష్ట్ర మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు లేఖ రాశారు. 2025-26 ఖరీఫ్ సీజన్‌లో రాష్ట్రవ్యాప్తంగా 4.56 లక్షల హెక్టార్లలో పత్తి సాగు జరిగి, సుమారు 8 లక్షల మెట్రిక్ టన్నుల ఉత్పత్తి అంచనా ఉన్నప్పటికీ మొంథా తుఫాన్ ప్రభావంతో పత్తి పంట తీవ్రంగా నష్టపో యిందని లేఖలో వివరించారు. పంట నాణ్యత తగ్గడంతో రైతులు కనీస మద్దతు ధర

2 లో..

## సచివాలయంలో డేటా ఆధారిత పాలనపై చంద్రబాబు సదస్సు

- విజన్ లక్ష్యాల కోసం సమగ్ర ప్రణాళికలు రూపొందించాలన్న సీఎం
- గ్రామ సచివాలయాలను విజన్ యూనిట్లుగా తీర్చిదిద్దే దిశగా చర్యలు




మన గళం, అమరావతి : ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధ్యక్షతన సచివాలయంలో గురువారం డేటా ఆధారిత పాలనపై సమగ్ర సదస్సు జరిగింది. ఈ సమావేశానికి మంత్రులు, కార్యదర్శులు, హెచ్ఓడీలు ప్రత్యక్షంగా హాజరయ్యారు. జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు వీడియో కాన్ఫరెన్సింగ్ ద్వారా పాల్గొన్నారు. సుదీర్ఘ, మధ్యకాల, స్వల్పకాల ప్రణాళికలతో పౌరులకు సుపరిపాలన అందించేలా చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి సూచించారు. కూటమి ప్రభుత్వ లక్ష్యం ఆధునిక, ప్రజాకేంద్రీకృత పరిపాలన అని గుర్తుచేశారు. ఆ దిశగా రూపొందించిన విజన్ ప్రణాళికలను సమర్థంగా అమలు చేయాల్సిన అవసరాన్ని ప్రస్తావించారు. ప్రజలకు మెరుగైన సేవలందించాలన్నదే అధికారులు, ప్రజాప్రతినిధుల ప్రధాన ధ్యేయమై ఉండాలన్నారు. గ్రామ సచివాలయాలను విజన్ యూనిట్లుగా అభివృద్ధి చేసి సాంకేతికతను విస్తృతంగా వినియోగించుకోవాలని సూచించారు. ఇటీవల తుఫాన్ సమయంలో సాంకేతిక

2 లో..

# 270 మంది భారతీయుల స్వదేశ ప్రయాణం



థాయ్ ప్రభుత్వంలోని పలు శాఖలతో సమన్వయం చేస్తూ, భారత వాయుసేన నడిపిన రెండు ప్రత్యేక విమానాల ద్వారా వీరి రిపాట్రియేషన్‌ను పూర్తి చేసింది. ఈ భారతీయులు మయన్మార్‌లోని మియావాడ్డీ ప్రాంతం నుంచి థాయ్‌లాండ్‌లోకి అక్రమంగా ప్రవేశించినందుకు, థాయ్ వలస చట్టాలు ఉల్లంఘించిన ఆరోపణలపై స్థానిక అధికారులు వీరిని నిర్బంధించారు. వీరిలో పలువురు మయన్మార్‌లో ఉన్న సైబర్ స్కామ్ సెంటర్స్‌లో పనిచేసినట్లు సమాచారం లభించింది. బ్యాంకాక్, చియాంగ్ మాయ్, న్యాయ సంబంధిత థాయ్ సంస్థలతో పాటు మయన్మార్‌లోని భారత రాయబార కార్యాలయం కూడా ఇంకా అక్కడే ఉన్న భారతీయుల స్వదేశ రప్పింపుపై చర్యలు కొనసాగిస్తోంది. భారత మిషన్లు రెండు దేశ ప్రభుత్వాలతో మాట్లాడి, శీఘ్ర రిపాట్రియేషన్ ప్రక్రియకు కృషి చేస్తున్నాయి. విదేశాల్లో ఉద్యోగాల కోసం వెళ్తున్న భారతీయులకు రాయబార కార్యాలయం కీలక సూచనలు జారీ చేసింది. విదేశీ కంపెనీలు, నియామక ఏజెంట్లు, ఉద్యోగ అవకాశాల నిజత్వం తప్పనిసరిగా పరిశీలించాలనీ, మోసపూరిత ఉద్యోగాలకు లోనవద్దని హెచ్చరించింది. వీసా-ఫ్రీ సదుపాయం ఉన్న దేశాల్లోప్రత్యేకించి థాయ్‌లాండ్‌లో ఈ వీసా మినహాయింపు సదుపాయం పర్యటనా లేదా స్వల్పకాలిక వ్యాపార ప్రయోజనాలకే పరిమితం అని, దీన్ని ఉద్యోగాల కోసం దుర్వినియోగం చేయరాదని భారత రాయబార కార్యాలయం స్పష్టం చేసింది.

# సచివాలయంలో డేటా ఆధారిత పాలనపై చంద్రబాబు సదస్సు



వినియోగంతో ప్రాణ, ఆస్తి నష్టాన్ని గణనీయంగా తగ్గించగలిగామని సీఎం వివరించారు. డేటా ఆధారిత పాలన ఇప్పుడు ప్రపంచవ్యాప్తంగా కీలక అంశమై మారిందని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. వచ్చే జనవరి నుంచే అమరావతిలో క్వాంటం కంప్యూటర్‌ను ప్రారంభించనున్నట్లు వెల్లడించారు. సీఎఫ్ఎంఎస్ వ్యవస్థ ద్వారా వనరుల వినియోగం మరింత పారదర్శకంగా, సమర్థంగా జరగుతోందన్నారు. గత ప్రభుత్వ పాలనలో జరిగిన నష్టాన్ని సవరించేందుకు ప్రభుత్వం ఒక్కో సమస్యను పరిష్కరిస్తోందని చెప్పారు.

2047 విజన్ డాక్యుమెంట్ లక్ష్యాలకు అనుగుణంగా అధికారులు తమ పనితీరును సర్దుబాటు చేసుకోవాలని సీఎం కోరారు. నెలవారీ, త్రైమాసిక లక్ష్యాలు నిర్ధారించుకుని ఫలితాలు సాధించాలని సూచించారు. పౌరసేవలందింపులో నిర్దిష్ట ప్రమాణాలు పాటించాల్సిందేనని స్పష్టం చేశారు. ప్రతి నియోజకవర్గానికి సీనియర్ అధికారిని టాస్క్‌ఫోర్సు ఇన్‌చార్జిగా నియమించి అమలు పర్యవేక్షణ చేపట్టనున్నట్లు తెలిపారు. ఆర్టీజీఎస్ ద్వారా సేకరించిన సమాచారాన్ని విశ్లేషించి, సంబంధిత శాఖలకు అందజేస్తున్నామని, ఆ ఆధారంగానే వేగంగా నిర్ణయాలు తీసుకోవాల్సి ఉంటుందని ముఖ్యమంత్రి పేర్కొన్నారు.

# పత్తి రైతుల ఇబ్బందులపై చర్యలు తీసుకోవాలి

కంటే తక్కువ ధరలకు పత్తిని అమ్మాల్సి వస్తోందని ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం పత్తి కొనుగోళ్లను సీఎం యాప్ మరియు ఆధార్ ఆధారిత ఈ-పంట వ్యవస్థ ద్వారా పూర్తిగా డిజిటలైజ్ చేసి నిర్వహిస్తున్నప్పటికీ, కేంద్రం ప్రవేశపెట్టిన కాపాస్ కిసాన్ యాప్ ను సీఎం యాప్‌తో అనుసంధానం చేసిన తర్వాత సాంకేతిక సమస్యలు తలెత్తి రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు.

రైతుల సమస్యలను తగ్గించేందుకు కొన్ని తక్షణ చర్యలు అవసరమని మంత్రి సూచించారు. కాపాస్ కిసాన్ యాప్ నుంచి సీఎం యాప్‌కు రైతుల వివరాలు రియల్‌టైమ్‌లో సమన్వయం అయ్యేలా మార్పులు చేయాలని కోరారు. రైతులు తమ సమీప జిల్లా జిన్నింగ్ మిల్లుల్లోనే పత్తి విక్రయించుకునేలా మ్యాపింగ్‌లో సవరణలు చేయాలని అభిప్రాయపడ్డారు. అలాగే జిన్నింగ్ మిల్లులను ఒకేసారి ప్రారంభించే చర్యలు తీసుకోవాలని, కాపాస్ కిసాన్ యాప్ కార్యకలాపాల కోసం గుంటూరులో ప్రత్యేక సాంకేతిక సిబ్బంది నియమించాలని సూచించారు. వాతావరణ ప్రభావంతో తేమ శాతం 12-18 వరకు ఉన్న పత్తిని అనుపాత తగ్గింపులతో కొనుగోలు చేయడం, వర్షానికి తడిసిన లేదా రంగు మారిన పత్తిని కూడా తగిన తగ్గింపులతో కొనుగోలు చేయడం వంటి చర్యలు రైతులకు ఉపశమనం కలిగిస్తాయని మంత్రి అభిప్రాయపడ్డారు. సహజ విపత్తులతో నష్టపోయిన పత్తి రైతులను ఆదుకోవడంలో కేంద్రం తక్షణ సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు.

# మాజీ సైనికుల సంక్షేమానికి ఎపి సైనిక్ వెల్ఫేర్ బోర్డుకు కేంద్ర గుర్తింపు



మన గళం, అమరావతి : ఆంధ్రప్రదేశ్‌లో మాజీ సైనికుల సంక్షేమ కార్యక్రమాల అమలులో చూపిన అద్భుత సేవలకు గాను ఏపీ సైనిక్ వెల్ఫేర్ బోర్డుకు కేంద్ర రక్షణ మంత్రిత్వ శాఖ మాజీ సైనికుల సంక్షేమ విభాగం నుంచి ప్రశంసా పత్రం లభించింది. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి వంగలపూడి అనిత ఆనందం వ్యక్తం చేశారు. 2025 సంవత్సరానికి మాజీ సైనికుల సంక్షేమం, పునరావాసం, ఉపాధి అవకాశాల కల్పన, కుటుంబాలకు ఇవ్వబడుతున్న సహాయ కార్యక్రమాలను దృష్టిలో ఉంచుకుని ఈ గుర్తింపు లభించిందని ఆమె తెలిపారు. మాజీ సైనికుల కోసం రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న కృషి ఫలితమే ఈ ప్రశంసా పత్రం అంటూ అనిత వ్యాఖ్యానించారు. రాష్ట్ర సచివాలయంలో ఏపీ సైనిక్ వెల్ఫేర్ డైరెక్టర్ బ్రిగేడియర్ వెంకటరెడ్డి కలిసి ఈ ప్రశంసా పత్రాన్ని అనితకు అందజేశారు. మాజీ సైనికుల సంక్షేమం కోసం చేపట్టిన కార్యక్రమాలపై ఆయన వివరాలు తెలియజేయగా, మంత్రి అనిత వారి సేవలను అభినందించారు. ఎన్డీయే కూటమి ప్రభుత్వం మాజీ సైనికులకు గౌరవం, ఆర్థిక భద్రత, సంక్షేమ పథకాల అమలులో ప్రత్యేక శ్రద్ధ చూపుతోందని అనిత తెలిపారు. ఆనాటి సేవలకు గుర్తింపుగా ప్రతి మాజీ సైనికుడి కుటుంబానికి ప్రభుత్వ సహాయం మరింత బలోపేతం చేస్తామని హామీ ఇచ్చారు.

# ఓట్ల దోపిడీపై రాహుల్ పిలుపు ఘనవిజయం

## - ఆంధ్రలో 17.65 లక్షల సంతకాలు: వైఎస్ షర్మిల



మన గళం, అమరావతి : ప్రధాని నరేంద్ర మోదీ ఓట్ల దోపిడీకి ప్రధాన కారకుడని కాంగ్రెస్ రాష్ట్రాధ్యక్షురాలు వైఎస్ షర్మిల ఆరోపించింది. దేశ ప్రజల హక్కులను కాపాడాల్సిన ఎన్నికల సంఘం మోదీ చేతిలో కీలుబొమ్మలా మారిందని విమర్శించింది. అవసరమైతే దొంగ ఓట్ల జోడింపు, లేని చోట ఓట్ల తొలగింపు - ఇదే ఎన్నికల సంఘం పని అయిపోయిందని ఆమె మండిపడింది. రాహుల్ గాంధీ ఇచ్చిన "ఓట్ చోర్ - గద్దె చోడ్" నినాదంతో దేశవ్యాప్తంగా జరుగుతున్న సంతకాల సేకరణ కార్యక్రమం ఆంధ్రప్రదేశ్‌లో భారీగా విజయవంతమైందని షర్మిల తెలిపింది. రాష్ట్రంలోని 26 జిల్లాలు, 175 నియోజకవర్గాల్లో కాంగ్రెస్ శ్రేణులు ప్రజలకు ఓట్ల చోరీ విషయాన్ని సవివరంగా వివరించారని పేర్కొంది. దొంగ ఓట్ల సహాయంతో మోదీ అధికారంలోకి వచ్చారని నమ్మి 17.65 లక్షల మంది ప్రజలు సంతకాలు చేసినట్లు షర్మిల వెల్లడించింది. విజ?యవాడలోని ఆంధ్రరత్న భవన్‌లో సేకరించిన సంతకాలతో నిండిన ట్రక్కును జెండా ఊపి ఢిల్లీకి పంపినట్లు ఆమె తెలిపింది.

# లోకేష్ పర్యటనలో జరిగిన రోడ్డు ప్రమాదం

## - పలువురు కార్యకర్తలకు గాయాలు - గాయపడిన వారికి మెరుగైన చికిత్సకు ఆదేశాలు

మన గళం డెస్క్ : ఆంధ్రప్రదేశ్ మంత్రి నారా లోకేష్ పర్యటన సందర్భంగా జరిగిన రోడ్డు ప్రమాదంలో పలువురు కార్యకర్తలు గాయపడ్డారు. పర్యటన కార్యక్రమం ముగించుకుని తిరిగి వెళుతున్న కార్యకర్తల ఆటోను ఒక కారు ఢీకొనడంతో ఈ ప్రమాదం జరిగింది. గాయపడిన కార్యకర్తలకు తక్షణ చికిత్స అందించేందుకు అధికారులకు లోకేష్ ఆదేశాలు జారీ చేశారు. ఉలవపాడు మరియు ఒంగోలు రిమ్స్ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్న గాయపడిన కార్యకర్తలను పరామర్శించేందుకు టీడీపీ నేతలను పంపించినట్టు లోకేష్ తెలిపారు. ప్రమాద బాధితులకు అన్నివిధాలా అండగా ఉంటామని, వైద్య చికిత్సలో ఎలాంటి లోపం ఉండకుండా పర్యవేక్షణ చేపట్టినట్లు పేర్కొన్నారు. ఈ ఘటనపై లోకల్ టీడీపీ నేతలు స్పందిస్తూ, గాయపడిన కార్యకర్తల పరిస్థితిని తెలుసుకున్నారు. ప్రమాదానికి సంబంధించిన వివరాలను పోలీసులు సేకరిస్తున్నారు. లారీలు, వాహనాల స్థితి, డ్రైవర్ నిర్లక్ష్యం వంటి అంశాలపై దర్యాప్తు కొనసాగుతోంది. గాయపడిన కార్యకర్తలు త్వరగా కోలుకోవాలని లోకేష్ ఆకాంక్షించారు. పార్టీ తరఫున అవసరమైన సహాయం అందించనున్నట్లు తెలిపారు.

# ఓలూరు రాయల చెరువు తెగిపోవడంతో గ్రామాలు నీట మునిగిన ఘటనపై ఎంపీ గురుమూర్తి ఆందోళన

## - ఎంపీ నిధుల నుంచి రూ.20 లక్షల సహాయం ప్రకటింపు - తక్షణ సహాయక చర్యలకు ఆదేశాలు



మన గళం, అమరావతి : తిరుపతి జిల్లా సత్యవేడు నియోజకవర్గంలోని కేవీబీ పురం మండలంలో ఓలూరు రాయల చెరువు తెగిపోవడంతో పరిసర గ్రామాలు నీట మునిగాయి. కలత్తూరు, కలత్తూరు హరిజనవాడ, పాతపాలెం గ్రామాల్లో నీరు చేరడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ పరిణామంపై తిరుపతి ఎంపీ మద్దిల గురుమూర్తి ఆందోళన వ్యక్తం చేశారు. ప్రస్తుతం పార్లమెంటు స్టాండింగ్ కమిటీ సమావేశాల్లో పాల్గొనేందుకు ఢిల్లీలో ఉన్న ఎంపీ గురుమూర్తి, ప్రమాదం విషయం తెలిసిన వెంటనే తిరుపతి జిల్లా కలెక్టర్‌తో మాట్లాడి పరిస్థితిని వివరంగా తెలుసుకున్నారు. తక్షణ సహాయక చర్యలు చేపట్టి ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని సూచించారు. అలాగే స్థానిక ఆర్డీవోతో కూడా మాట్లాడి చర్యలను పర్యవేక్షించాలని ఆదేశించారు. ప్రభావిత గ్రామాల కోసం అత్యవసర సహాయక చర్యలకు ఎంపీ నిధుల నుంచి రూ.20 లక్షలు విడుదల చేస్తున్నట్లు గురుమూర్తి ప్రకటించారు. ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించడం, తాత్కాలిక శిబిరాలు ఏర్పాటు చేసి ఆహారం, తాగునీరు, వైద్య సదుపాయాలు అందించాలని సంబంధిత అధికారులకు సూచించారు. పోలీసు, అగ్నిమాపక శాఖలు అప్రమత్తంగా ఉండి సహాయక చర్యలు చేపట్టాలని ఆయన ఆదేశించారు.

నీట మునిగిన ప్రాంతాల్లో పరిశుభ్రత చర్యలు చేపట్టి అంటువ్యాధులు వ్యాపించకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఎంపీ సూచించారు. ఈ విపత్తుతో నష్టపోయిన ప్రతి కుటుంబానికి రూ.5 లక్షల నష్టపరిహారం ప్రకటించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని గురుమూర్తి డిమాండ్ చేశారు. ప్రజలు భయపడకుండా అధికారుల సూచనలు పాటిస్తూ సురక్షిత ప్రాంతాల్లో ఉండాలని విజ్ఞప్తి చేశారు. అంతేకాక, సహాయక కార్యకలాపాల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు స్వచ్ఛందంగా పాల్గొని ప్రజలకు అండగా ఉండాలని ఎంపీ పిలుపునిచ్చారు. పరిస్థితిని నిరంతరం పర్యవేక్షిస్తూ, అవసరమైన సహాయాన్ని అందించేందుకు తాను కృషి చేస్తానని గురుమూర్తి తెలిపారు.



# విర్జీనియా లెఫ్టినెంట్ గవర్నర్‌గా ఘజాలా హష్మీ విజయం

## - భారత కూతురు సాధించిన చారిత్రాత్మక ఘనతపై చంద్రబాబు అభినందనలు

మన గళం, అమరావతి : అమెరికా విర్జీనియా రాష్ట్రంలో లెఫ్టినెంట్ గవర్నర్ ఎన్నికల్లో హైదరాబాద్‌లో జన్మించిన ఘజాలా హష్మీ చారిత్రాత్మక విజయం సాధించిన నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆమెను అభినందించారు. ఈ పదవిని చేపట్టనున్న తొలి దక్షిణాసియా వంశజ అమెరికన్, అలాగే తొలి భారతీయ మూలాల మహిళగా ఘజాలా హష్మీ నిలవడం గర్వించదగ్గ విషయం అని పేర్కొన్నారు. తెలుగు రాష్ట్రాలకు వేర్లు కలిగిన భారతీయులు అంతర్జాతీయ వేదికపై ప్రతిష్టత సాధించటం ఎల్లప్పుడూ గర్వకారణమని సీఎం చంద్రబాబు అభిప్రాయపడ్డారు. ఘజాలా హష్మీ విజయాన్ని "భారత కూతురు సాధించిన అరుదైన ఘనత"గా అభివర్ణిస్తూ, ఆమె పదవీకాలం విజయవంతంగా, ఫలప్రదంగా సాగాలని ఆకాంక్షించారు.



మా కలం.. మీ గళం..
మన గళం
దిన పత్రిక

# మార్కాపురం జిల్లా రూపకల్పన దిశగా చర్యలు - ప్రజల్లో ఆనందం

ప్రకాశం జిల్లా పశ్చిమ ప్రాంత ప్రజల చిరకాల స్వప్నమైన మార్కాపురం జిల్లాగా అవతరించేందుకు ప్రభుత్వం ఏర్పాట్లు ప్రారంభించడంతో ప్రాంత ప్రజల్లో హర్షం వ్యక్తమవుతోంది. పశ్చిమ ప్రాంతానికి ఆరాధ్య దైవమైన శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి ఆశీర్వాదంతో, వెనుకబడ్డ ఈ అటవీ ప్రాంతం ఇప్పుడు అభివృద్ధి దిశగా పయనించనుందని స్థానికులు తెలిపారు. పేదలు, చెంచులు, లంబాడీలు, హరిజనులు, గిరిజనులు నివసించే ఈ ప్రాంతానికి జిల్లా కేంద్రంగా మార్కాపురం నిర్ణయించడంపై సుదీర్ఘకాలంగా కొనసాగిన పోరాటం ఫలించింది. 65 రోజుల పాటు నిరంతర దీక్షలు, భారీ స్థాయిలో ఉద్యమాలు, ప్రజా మద్దతుతో సాగిన ఈ పోరాటం చివరికి ఫలితాన్ని ఇచ్చింది. ఈ ఉద్యమం విజయవంతం కావడంలో పశ్చిమ ప్రాంత శాసనసభ్యుల సహకారం కీలకమని, ముఖ్యంగా మార్కాపురం నియోజకవర్గ శాసనసభ్యుడు కందుల నారాయణ రెడ్డి, జనసేన పార్టీ ఇంచార్జ్ ఇమ్మడి కాశీనాథ్, అలాగే భారతీయ జనతా పార్టీ సహకారం విశేషమని మార్కాపురం జిల్లా పోరాట కమిటీ నాయకుడు కంభం వెంకట రమణ రావు తెలిపారు. జిల్లా రూపకల్పన శుభవార్తతో మార్కాపురం, ఎర్రగొండపాలెం, గిద్దలూరు, కనిగిరి, దర్శి నియోజకవర్గాల ప్రజలు ఆనందోత్సాహాలతో మునిగిపోయారు. త్వరలో ఈ విజయాన్ని ఘనంగా జరుపుకోవాలని నాయకులు, ప్రజలు నిర్ణయించారు.



# ఈ క్రాప్ నమోదు పక్కాగా జరగాలి



- జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి

మనగళం, కర్నూలు కలెక్టరేట్ : ఈ క్రాప్ నమోదు లో ఎలాంటి పొరపాట్లు జరగకూడదని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి వ్యవసాయ అధికారులను ఆదేశించారు. గురువారం వ్యవసాయ,ఉద్యాన శాఖల అధికారులు, రైతు సేవా కేంద్రాల సిబ్బంది, తహసీల్దార్ లతో ఎన్యూమరేషన్, మిరప పంట ముడత వ్యాధి నివారణ, ఈ క్రాప్ బుకింగ్ తదితర అంశాలపై జిల్లా కలెక్టర్ టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఉల్లి పంట విత్తిన తేదీ, పంట పెరుగుదల వివరాలను సర్వే నంబర్ వారిగా, రైతుల వారిగా వివరాలను ఇవ్వాలన్నారు. సెప్టెంబర్ మొదటి వారం నుండి ప్రతి వారం ఎంత మేరకు క్రాప్ బుకింగ్ చేశారనే వివరాలను సర్టిఫై చేసి ఇవ్వాలని కలెక్టర్ ఉద్యాన శాఖ అధికారిని ఆదేశించారు. మిరప పంటకు ఇటీవల ముడత వ్యాధి వ్యాప్తి చెందుతున్న నేపథ్యంలో నివారణపై రైతులకు అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు. పత్తికి సంబంధించి రైతుల వివరాలను సీఎం యాప్ లో, "కపాస్ కిసాన్" యాప్లో స్లాట్ బుక్ చేసేందుకు రైతు సేవా కేంద్రాల అధికారులు రైతులకు సహాయం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. వర్షాలు కూడా తగ్గినందున పత్తి ని ఆరబెట్టుకొని తీసుకొని వెళ్ళినట్లయితే మంచి ధర వస్తుందనే విషయాన్ని రైతులకు మరొకసారి అవగాహన కల్పించాలన్నారు.

రైతులు ఒకటే పంట సాగు చేయకుండా రెండు మూడు రకాల పంటలు సాగు చేయాలని, పాడి పశువులను పెంచుకొని ఆదాయం పెంచుకోవాలనే విషయాలపై రైతు సేవా కేంద్రాల ద్వారా అవగాహన కల్పించాలన్నారు. నాచురల్ ఫార్మింగ్ మీద కూడా రైతులకు అవగాహన కల్పించాలని కలెక్టర్ ఆదేశించారు. టెలి కాన్ఫరెన్స్ లో జాయింట్ కలెక్టర్ నూరుల్ కమర్, జిల్లా వ్యవసాయ అధికారి వరలక్ష్మి, జిల్లా ఉద్యాన శాఖ అధికారి రాజాకృష్ణ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కు సిద్ధం కావాలి

- ఏపీ చీఫ్ ఎలక్టోరల్ అధికారి వివేక్ యాదవ్







మనగళం, కర్నూలు సిటీ : రాష్ట్రంలో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ( ఎస్.ఐ.ఆర్ )- 2025 కు పూర్తి స్థాయి లో సంసిద్ధంగా ఉండాలని రాష్ట్ర చీఫ్ ఎలక్టోరల్ అధికారి వివేక్ యాదవ్ జిల్లా ఎన్నికల అధికారులను ఆదేశించారు. గురువారం ఆంధ్ర ప్రదేశ్ చీఫ్ ఎలక్టోరల్ అధికారి వివేక్ యాదవ్ రాష్ట్ర సెక్రటరియట్ నుండి వీడియో కాన్ఫరెన్స్ సమావేశం నిర్వహించారు. కర్నూలు కలెక్టరేట్ నుండి జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ.సిరి, పాణ్యం నియోజకవర్గ ఈ ఆర్ వో, జాయింట్ కలెక్టర్ నూరుల్ కమర్, సంబంధిత అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర చీఫ్ ఎలక్టోరల్ అధికారి మాట్లాడుతూ ఓటు హక్కుకు అర్హులైన వారందరూ జాబితాలో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. లోప రహిత ఓటర్ల జాబితా రూపకల్పనే లక్ష్యంగా ఇప్పటి నుంచే దృష్టి సారించాలని అధికారులను ఆదేశించారు. బూత్ లెవెల్ అధికారులకు, రాజకీయ పార్టీలకు చెందిన బూత్ ఏజెంట్లకు శిక్షణ ఇప్పించాలని ఆదేశించారు. జిల్లాలలో ఉన్న పెండింగ్ ఫామ్స్ ను త్వరగా క్లియర్ చేయాలని,చనిపోయిన వారు, డూప్లికేట్ ఓటర్ లు మరియు చిరునామాలో లేని వారి ఓట్లను నిర్ణీత ఫారం ప్రకారం అన్ని వివరాలు సేకరించుకొని తొలగించాలని ఆదేశించారు. అనంతరం ఉద్యోగులతో జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డా.ఏ.సిరి మాట్లాడారు. జిల్లాలో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ( ఎస్.ఐ.ఆర్ )- 2025 కు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని ఈఆర్వో లను ఆదేశించారు. 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరినీ ఓటరుగా నమోదు చేసేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. డూప్లికేట్ ఓటర్లు లేకుండా చర్యలు తీసుకోవాలని, క్షేత్ర స్థాయిలో విచారణ చేసి లోపాలు లేని ఓటర్ బాబితాను రూపొందించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా పరిషత్ సీఈవో నాసర రెడ్డి , ఎస్ డి సి అనురాధ, కర్నూలు ఆర్డీవో సందీప్ కుమార్, పత్తికొండ ఆర్డిఓ భరత్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళా ఐక్య వేదిక కార్యవర్గ సమావేశం



మనగళం, కర్నూలు సిటీ : కర్నూలు జిల్లా ఎమ్మిగనూరు మండల కార్యవర్గ సమావేశాన్ని ఎమ్మిగనూరు మండల అధ్యక్షురాలు ఈరమ్మ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా మహిళా ఐక్య వేదిక వ్యవస్థాపక అధ్యక్షురాలు పట్నం రాజేశ్వరి, రాష్ట్ర అధ్యక్షురాలు నంది విజయలక్ష్మి లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహిళా ఐక్యవేదిక వ్యవస్థాపక అధ్యక్షురాలు పట్నం రాజేశ్వరి, రాష్ట్ర అధ్యక్షురాలు నంది విజయలక్ష్మి మాట్లాడుతూ కమిటీ సభ్యులు అందరూ కలిసికట్టుగా శ్రమించి మహిళా ఐక్య వేదికను మరింత బలోపేతం చేయాలని కోరారు. మండలంలో మహిళా ఐక్య వేదిక గ్రామ కమిటీ నిర్మాణాలు చేపట్టాలని తెలిపారు. మహిళలు ఆత్మగౌరవం, హక్కులకై నిరంతరం పోరాడాల్సిన పరిస్థితి ప్రస్తుత సమాజంలో ఉందన్నారు. మహిళలపై జరుగుతున్న అత్యాచారాలకు, హత్యలకు, దాడులకు, వ్యతిరేకంగా మహిళలంతా ఏకమై పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎమ్మిగనూరు నియోజకవర్గ సభ్యులు ఎలిశమ్మ,సుశీల,రంగమ్మ పాల్గొన్నారు.

# మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలి

మనగళం, కర్నూలు సిటీ : మొక్కజొన్న పంటను కర్నూలు జిల్లాలో విస్తారంగా సాగు చేస్తారని, అధికారులు స్పందించి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జి రామకృష్ణ జిల్లా సహాయ కార్యదర్శి ఏ కృష్ణ డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం కార్మిక కర్షక భవన్లో రైతు సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ఈ సంవత్సరం అధిక వర్షాల వలన పంట దెబ్బతిని దిగుబడి లేక నష్టపోయారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. వచ్చిన పంటకు ధర లేక ఆందోళన చెందుతున్నారన్నారు. రెండు మూడు రోజులుగా మార్కెట్ యార్డ్ లో ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర రూ. 2,400 కాగా కేవలం రూ. 1,400 మాత్రమే కొనుగోలు చేశారని అసహనం వ్యక్తం చేశారు. అతివృష్టి అనావృష్టి వలన రైతులు వ్యవసాయానికి మొహం చాటేస్తున్నటువంటి పరిస్థితులలో ప్రభుత్వం ఆదుకోవాలి కోరారు. తక్షణమే కర్నూలు జిల్లాలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి ప్రభుత్వం ప్రకటించిన క్వింటాలు కు మద్దతు ధర రూ. 2400 ఇవ్వాలని డిమాండ్ చేశారు.



అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే రైతులందరినీ కూడగట్టి పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.

# డిగ్రీ కాలేజీలో అవగాహన సదస్సు



మనగళం, కర్నూలు సిటీ : జిల్లా న్యాయ సేవాధికార సంస్థ అధ్యక్షులు, జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి. కబర్ధి సూచనల మేరకు కార్యదర్శి బి.లీలా వెంకట శేషాద్రి నవంబర్ 9న జాతీయ న్యాయ సేవ దినోత్సవంను పురస్కరించుకొని గురువారం కర్నూలు బి క్యాంప్ నందు గల డిగ్రీ కాలేజ్ ఫర్ మెన్ నందు న్యాయ విజ్ఞాన సదస్సును నిర్వహించారు. ఈ సదస్సులో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి.లీలా వెంకట శేషాద్రి జాతీయ న్యాయ సేవ దినోత్సవ ప్రత్యేకత ను, సైబర్ చట్టాలు గురించి, ఉచిత న్యాయ సేవల గురించి విద్యార్థులకు వివరించారు. అనంతరం కాలేజీ నందు వివిధ న్యాయ సేవల పథకాల గురించి నిర్వహించిన వ్యాసరచన పోటీల నందు గెలుపొందిన విద్యార్థులకు సర్టిఫికెట్లు జడ్జి చేతుల మీదగా అందించడం జరిగింది. ఈ సదస్సులో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎం. ఇందిరా శాంతి, వైస్ ప్రిన్సిపల్ హేమంత్, లీగల్ సర్వీసెస్ మెంబర్ డాక్టర్ రాయపాటి శ్రీనివాసులు, అధ్యాపకులు డాక్టర్ ఫక్రునిషా బేగం, డాక్టర్ వింధ్యవాసినీ దేవి, నాగరాజు విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎస్ఎఫ్ఐ జిల్లా మహాసభల లోగో ఆవిష్కరణ

మనగళం, కర్నూలు సిటీ : ఎస్ఎఫ్ఐ కర్నూలు జిల్లా 50వ స్వర్ణోత్సవ మహాసభలు 2025 డిసెంబర్ 4, 5 తేదీలలో ఆలూరు పట్టణంలో ఘనంగా జరగనున్న సందర్భంగా గురువారం జిల్లా ప్రాంతీయ పర్యవేక్షణ అధికారి కార్యాలయంలో లోగో ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ఇంటర్మీడియట్ ఆర్జేడీ డాక్టర్ సి. సురేష్ బాబు, ఆర్ఐఓ లాలప్ప, గురుకుల జిల్లా సమన్వయ అధికారి శ్రీదేవి లోగోను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రంగప్ప మాట్లాడుతూ విద్యార్థుల జీవితాల్లో మార్పు కోసం, విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం నిరంతరంగా పోరాటాలు సాగిస్తున్న ఎస్ఎఫ్ఐ ఈ మహాసభల ద్వారా గత 49 మహాసభల ఉద్యమ అనుభవాలను సమీక్షించి, భవిష్యత్ కార్యాచరణకు దిశానిర్దేశం చేయబోతుందని తెలిపారు. గత మహాసభల్లో విద్యార్థి ఉద్యమానికి నాయకత్వం వహించిన స్ఫూర్తిని తీసుకొని, కొత్త పోరాట దిశలను ప్రకటించబోతున్నామన్నారు. అలాగే కర్నూలు జిల్లాలో ఎస్ఎఫ్ఐ అనేక చారిత్రక విజయాలు సాధించిందని గుర్తు చేశారు. రాయలసీమ యూనివర్సిటీ స్థాపన, పేద విద్యార్థుల హాస్టల్ సమస్యల పరిష్కారం, ప్రభుత్వ కళాశాలల రక్షణ, విద్యార్థి హక్కుల కోసం నిరంతర ఉద్యమాలు వంటి అంశాల్లో ఎస్ఎఫ్ఐ ప్రత్యేక పాత్ర పోషించిందన్నారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు అమర్, అంజి, నగర నాయకులు పృథ్వీ, తేజేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# అమ్మకాల్లో దుమ్మురేపుతున్న భారతీయ మద్యం!

ముంబై, నవంబర్ 6 ,మనగళం, భారత్ ప్రపంచ ఆల్కహాల్ మార్కెట్లో అద్భుతమైన వృద్ధిని సాధిస్తోంది. ఆల్కహాల్ అమ్మకాలలో ఇతర దేశాలను అధిగమిస్తూ, భారతీయ బ్రాండ్లు ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందుతున్నాయి. 2025 ప్రథమార్థంలో అమ్మకాలు 7 శాతం పెరిగాయి, ముఖ్యంగా విస్కీ అత్యధిక అమ్మకాలు నమోదు చేసింది.ప్రపంచ ఆల్కహాల్ మార్కెట్లో ఇండియా సత్తా చాటుతోంది. ఆల్కహాల్ అమ్మకాలలో భారత్ ప్రపంచంలోని ఇతర దేశాలను అధిగమించింది. ఆల్కహాల్ మార్కెట్లో భారతీయ కంపెనీలు దుమ్మురేపుతున్నాయి. ఈ భారతీయ బ్రాండ్ విదేశీ ఆల్కహాల్ ప్రియులను పిచ్చివాళ్లను చేసింది.

## ఘనంగా వేణుగోపాల కృష్ణ స్వాముల కల్యాణోత్సవం

మనగళం, కర్నూలు సిటీ : కర్నూలు నగరంలోని ఉత్తరాది మఠంలో గురువారం రుక్మిణి సత్యభమా సహిత శ్రీ వేణుగోపాల కృష్ణ స్వాములవారి కళ్యాణోత్సవం ఘనంగా నిర్వహించారు. మహోత్సవంలో వైసీపీ కర్నూలు జిల్లా అధ్యక్షులు ఎస్.వి. మోహన్ రెడ్డి, రాష్ట్ర మహిళా విభాగ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎస్.వి. విజయ మనోహరి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం నిర్వహించిన వనభోజన కార్యక్రమంలో కూడా పాల్గొని భక్తులతో కలిసి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక భక్తులు, మఠాధిపతులు, రాజకీయ ప్రముఖులు, వైసీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.



## పట్టణ అధ్యక్షుడు టి ఈ రాఘవేంద్ర గౌడ్ గవర్నమెంట్ హాస్పిటల్ సందర్శన





మన గళండోన్ పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో ఉచిత వైద్యం కోసం వచ్చిన రోగులను కొంతమంది ప్రైవేట్ ఆసుపత్రికి సంబంధించిన పి ఆర్ ఓ లు వారి ఆస్పత్రికి తరలిస్తున్నారని సమాచారం నేపథ్యంలో ఈరోజు గురువారం టిడిపి పట్టణ అధ్యక్షుడు టీ రాఘవేంద్ర గౌడ్ సందర్శించారు. ఆయన రోగులతో మాట్లాడి ప్రభుత్వం అందించే ఉచిత వైద్య సేవలను వినియోగించుకోవాలని కోరారు. అత్యవసర సేవల కోసం ప్రభుత్వ వైద్యులను సంప్రదించాలని టిడిపి పట్టణ అధ్యక్షుడు కోరారు.

## దత్తాత్రేయస్వామివారికి విశేషపూజలు



మనగళం శ్రీశైలం : లోకకల్యాణంకోసం దేవస్థానం ఈ రోజు (06.10.2025) ఆలయప్రాంగణంలోని త్రిఫలవృక్షం క్రింద నెలకొని ఉన్న శ్రీ దత్తాత్రేయస్వామివారికి విశేషపూజలను నిర్వహించింది. ప్రతి గురువారం దేవస్థానసేవగా (సర్కారీసేవగా) ఈ కైంకర్యం జరిపించబడుతోంది. ఈ పూజా కార్యక్రమం నిర్విఘ్నంగా జరిగేందుకు ముందుగా మహా గణపతి పూజను జరిపించబడింది. ఆ తరువాత దత్తాత్రేయస్వామివారికి పంచామృ తాభిషేకం, విశేషపూజలు నిర్వహించబడ్డాయి. లోకోద్ధరణకోసమై బ్రహ్మ,విష్ణు,మహేశ్వరులు ఒకే స్వరూపములో దత్తాత్రేయునిగా అవతరించారు. అందుకే త్రిమూర్తి స్వరూపునిగా దత్తాత్రేయుడు ప్రసిద్ధుడు. కాగా శ్రీశైలక్షేత్రానికి దత్తాత్రేయుల వారికి ఎంతో దగ్గర సంబంధం ఉంది. ఆలయ ప్రాంగణం లోని త్రిఫలవృక్షం క్రింద దత్తాత్రేయుల వారు తపస్సు చేశారని ప్రతీతి. అందుకే ఈ వృక్షానికి దత్తాత్రేయ వృక్షమని పేరు. కాగా దత్తాత్రేయ స్వామి వారు కలియుగం లో గోదావరితీరాన పిఠాపురంలో శ్రీ పాదవల్లభునిగా జన్మించారు. వీరు ఒకసారి శ్రీశైలక్షేత్రంలోనే చాతుర్మాస్య వ్రతాన్ని ఆచరించినట్లుగా గురుచరిత్రలో చెప్పబడింది. కాగా శ్రీపాదవల్లభుడు తమ శిష్యులకు ఆయా తీర్థక్షేత్రాల మహిమావిశేషాలను పేర్కొనే సందర్భంలో కూడా శ్రీశైలాన్ని పలుసార్లు ప్రస్తావించారు. శ్రీపాదవల్లభుల జన్మ తరువాత మహారాష్ట్రలోని కరంజినగరములో నృసింహసరస్వతి స్వామిగా దత్తాత్రేయస్వామివారు జన్మించారు.వీరు ఒకసారి మహాశివరాత్రి రోజున శ్రీశైలమల్లికార్జునుని సేవించినట్లుగా కూడా గురుచరిత్ర చెబుతోంది. నృసింహసరస్వతి వారు తమ అవతార సమాప్తిని శ్రీశైలంలోని పాతాళగంగలోనే చేశారు. కలియుగ ప్రభావం రోజు రోజుకు ఎక్కువకావడముతో, నృసింహసరస్వతీస్వామి అదృశ్య రూపములో ఉండి తన భక్తులను రక్షించాలని నిర్ణయించారు. దాంతో భౌతికదేహాన్ని త్యజించేందుకు నలుగురు శిష్యులతో కలిసి శ్రీశైలానికి వచ్చారు. శ్రీశైలంలోని కదళీవనం దగ్గర తమ శిష్యులు చూస్తుండగానే నృసింహసరస్వతిస్వామివారు అరటి ఆకులతో చేసిన ఒక ఆసనంపై కూర్చోని, కృష్ణానదిలో ప్రవేశించి, కొంతదూరం ఆ అరటిఆకులపైనే పయనిస్తూ, అదృశ్యమైనట్లు గురుచరిత్ర చెబుతోంది.

## పీఎం విశ్వకర్మ యోజనను వినియోగించుకోవాలి



మనగళం, కోడుమూరు : పీఎం విశ్వకర్మ యోజన పథకాన్ని వినియోగించుకోవాలని బీజేపీ నేతలు వేల్పుల గోపాల్, బెస్త ఈరన్నతెలిపారు. గురువారం 38, 39 వార్డులకు సంబంధించి లబ్దిదారులకు విశ్వకర్మ యోజన పథకం కిట్ల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదల ఆర్థిక అభివృద్దే లక్ష్యంగా ప్రధాని మోడీ సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని చెప్పారు. పీఎం విశ్వకర్మ యోజన పథకాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా మెరుగుపడాలని కోరారు. అదేవిధంగా ప్రతిఒక్కరూ స్వదేశీ వస్తువులను వినియోగించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఓబీసీ మోర్చా విజయ్, ఏబీవీ పాండురాఘవయ్య ఆచారి కే.శివ బి.రఘునాథ్ సింగ్ వి.మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

# గిరిజనుల సమస్యల పరిష్కారణకై విజయవాడలో ఈనెల 10వ తారీఖున ఎస్టీ , కమిషనర్ ఆఫీసు వద్ద ధర్నా




మన గళండోన్ పట్టణంలోని నక్కి రామన్న భవనం నందు ఈరోజు గురువారంఏపీ గిరిజన సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి మోట రాముడు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూభారతదేశానికి స్వాతంత్రం వచ్చి 78 సంవత్సరాల దాటుతున్న గిరిజనుల జీవితాలలో చెప్పుకోదగ్గ మార్పు లేదు. గిరిజనులకు రాజ్యాంగంలో కల్పించిన హక్కులు రూపొందించిన చట్టాలు నిర్లక్ష్యం అవుతున్నాయి. ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ ప్రకారం బడ్జెట్లో 6.6% నిధులు ఖర్చు చేయాలని 1980 సం"లో అప్పటి ప్రభుత్వం నిర్ణయించింది. కర్తవ్యాన్ని తాము రూపొందించిన పథకాలను కేటాయింపులను కేవలం కాగితాలకే పరిమితం చేసి తామే చేసి తామే తూట్లు పొడవడం, ఇంకోవైపు నిధులు పక్క దారి మళ్ళించడం గిరిజనులపై పాలకులకు ఉన్న కపట ప్రేమ అర్థమవుతుంది. గతంలో 39 సంవత్సరాలుగా 50వేల కోట్ల రూపాయలు ఎస్సీ ఎస్టీ కులాలను అభివృద్ధి చేయాల్సిన నిధులను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు దారి మళ్లించినట్లు

" కాగ్ నివేదిక"

బయటపెట్టినది. ఇది దేశంలోనే అతిపెద్ద కుంభకోణం. కొండకోనల్లో పోడు వ్యవసాయం, ప్రాంతాలలో వ్యవసాయ రంగం కూలీల గాను, భవన నిర్మాణ కార్మికుల గాను, రిక్షా కార్మికులు గాను, గిరిజనులు జీవిస్తున్నారు. ప్రాంత గిరిజనులు అడవులలో సమీకరిస్తున్న ఉత్పత్తులు కు సరైన గిట్టుబాటు ధర లేదు. మధ్య దళారులు, అధికారులు దోపిడీ దారులు గా వారి సంపదను కారు చౌకగా దోచుకుంటున్నారు. గిరిజన ల ప్రాంతాలలో సరైన మౌలిక వసతులు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

కావున ఈ డిమాండ్లు పరిష్కారం కోసం.

1), 500 గిరిజనులు ఉన్న తాండాలను, పంచాయతీగా చేయాలి,

2),%ఖా%, కార్పొరేషన్ %×ుణాూ% ద్వారా బ్యాంకు సొంత పుషికత్తుపై రుణాలు ఇవ్వాలి, 3),%చీూఖీ, ుఙజ% లాంటి పథకాలు తిరిగి ప్రవేశపెట్టాలి,

4), ఇతర కులాలను గిరిజన జాబితాలో చేర్చే ప్రయత్నం ఉపసంహరించుకోవాలి,

5), ప్రతి జిల్లాలో ఎస్టీ అసెంబ్లీ రిజర్వ్ సీటు కేటాయించాలి,

6), జిల్లాలో బోగస్ గిరిజను లు ప్రభుత్వ ఉద్యోగాలు చేస్తున్న వారిపై ఎస్సీ,ఎస్టీ కేసు నమోదు చేయాలి,

7), %ఖా%, స్టడీ సర్కిల్ ఏర్పాటు చేయాలి,

అన్ని జిల్లాలలో గిరిజన భవన్లు ఏర్పాటు చేయాలి. ఈ డిమాండ్లపై విజయవాడ లోని ఎస్టీ కమిషనర్ ఆఫీస్ వద్ద మహాధర్నా కార్యక్రమానికి పిలుపు ఇవ్వడం జరిగినది. ఈ మహా ధర్నాకి ముఖ్య అతిథులుగా, సిపిఐ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, %+%, ఈశ్వరయ్య ,కంట్రోల్ కమిషనర్ చేర్మెన్ సిపిఐ పార్టీ సీనియర్ నాయకులు జల్లి విల్సన్, ఎక్స్ ఎమ్మెల్సీ హాజరవుతారు. కావున రాష్ట్రవ్యాప్తంగా గిరిజనులు ఈ మహా ధర్నాలో పాల్గొని విజయవంతం చేయవలసిందిగా కోరుతున్నాం. ఈ కార్యక్రమంలో ఏపీ గిరిజన సమాఖ్య డోన్ మండల కార్యదర్శి కె మనోహర్ వై శేఖర్ వై వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు

# రేషనలైజేషన్ ప్రక్రియను పూర్తి చేయండి

**– జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**



మనగళం, నంద్యాల: జిల్లాలో పోలింగ్ కేంద్రాల రేషనలైజేషన్ ప్రక్రియను పకడ్బందీగా పూర్తి చేయాలని ఈఆర్ఓ, ఎఈఆర్ఓలకు జిల్లా ఎన్నికల అధికారి మరియు జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి ఆదేశించారు. గురువారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో జరిగిన సమావేశంలో ఆమె ఈఆర్ఓలు, రాజకీయ పార్టీల ప్రతినిధులతో రేషనలైజేషన్ ప్రక్రియపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పోలింగ్ కేంద్రాల రేషనలైజేషన్ ప్రక్రియలో ప్రతిపాదించిన కేంద్రాలను స్వయంగా పరిశీలించి, నిబంధనల ప్రకారం ధృవీకరించి ప్రతిపాదనలు సమర్పించాలని ఆదేశించారు. సదరు ప్రతిపాదనలను రాజకీయ పార్టీ ప్రతినిధుల సమక్షంలో పునఃపరిశీలన అనంతరం ఎన్నికల కమిషన్‌కు నివేదిక పంపిస్తామన్నారు. ఇందుకు సంబంధించి ప్రతి ఈఆర్ఓ, ఎఈఆర్ఓ తమ పరిధిలోని పోలింగ్ కేంద్రాలను ప్రత్యక్షంగా సందర్శించి, సంబంధిత స్కెచ్‌లు సమర్పించాలని ఆదేశించారు. జిల్లాలో నదులు, గుట్టలు దాటలేని లేదా రెండు కిలోమీటర్లకు మించి ప్రయాణించాల్సిన ఓటర్ల కోసం కొత్త పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసుకునే అవకాశం ఉందని కలెక్టర్ తెలిపారు. ప్రస్తుతం జిల్లాలో మొత్తం 1629 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని, వాటిలో ఐదు కేంద్రాల పేర్లను (శ్రీశైలం-4, బనగానపల్లె-1) మార్చడం జరిగిందని పేర్కొన్నారు. అలాగే 36 పోలింగ్ కేంద్రాల మార్పునకు ప్రతిపాదనలు అందాయని, వీటిలో ఆళ్లగడ్డ-9, శ్రీశైలం-6, నంద్యాల-13, బనగానపల్లె-1, డోన్-7 కేంద్రాలు ఉన్నాయని వివరించారు. ఇక నూతనంగా 113 పోలింగ్ కేంద్రాల ఏర్పాటుకు ప్రతిపాదనలు అందాయని, వీటిలో ఆళ్లగడ్డ-13, శ్రీశైలం-8, నంద్యాల-48, బనగానపల్లె-29, డోన్-5, నందికొట్కూరు-10 కేంద్రాలు ఉన్నాయని తెలిపారు. కొత్త కేంద్రాలు ఏర్పాటయ్యాక జిల్లాలో మొత్తం 1742 పోలింగ్ కేంద్రాలు అందుబాటులోకి రానున్నాయని వివరించారు. కొత్త పోలింగ్ కేంద్రాల ఏర్పాటు సమయంలో ఒకే కుటుంబ సభ్యులు వేర్వేరు కేంద్రాల్లో ఉండకుండా, అందరూ ఒకే పోలింగ్ కేంద్రంలో ఉండేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. అలాగే నూతన పోలింగ్ కేంద్రాలు ప్రైవేట్ పాఠశాలలు లేదా కళాశాలల భవనాల్లో ఏర్పాటు చేయకూడదని, రాజకీయ పార్టీ ప్రతినిధులతో అనుబంధం ఉన్న ప్రైవేటు స్థలాలను ఉపయోగించరాదని స్పష్టం చేశారు. పిఆర్‌పి యాక్ట్ 1950, సెక్షన్ 13(బి) ప్రకారం బిఎల్‌ఓలను ఎంపిక చేసినట్లు కలెక్టర్ తెలిపారు. బిఎల్‌ఓలు సరైన రీతిలో విధులు నిర్వర్తించకపోతే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఓటర్ల జాబితాలో నమోదు, చేర్పులు, మార్పులు, తొలగింపులు వంటి అంశాలను ఎన్నికల నిబంధనల మేరకు జాగ్రత్తగా చేపట్టాలని ఆమె ఆదేశించారు. ఎన్నికల విభాగానికి సంబంధించిన ఆపరేటర్ పోస్టుల భర్తీని త్వరితగతిన పూర్తి చేసే చర్యలు చేపడతామని కలెక్టర్ తెలిపారు. రాజకీయ పార్టీ ప్రతినిధులు మాట్లాడుతూ ఆళ్లగడ్డలో ఉన్న ఒక పోలింగ్ కేంద్రం స్థానిక శాసనసభ్యుని ఇంటి సమీపంలో ఉందని, మార్పు చేయాలని కోరారు. అలాగే పాండురంగాపురం%-%బాపూజీ నగర్ ప్రాంతంలో సుమారు 1200 మంది ఓటర్లు ఉన్నందున ప్రత్యేక పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేయాలని అభ్యర్థించారు. పోలింగ్ కేంద్రాల ఎంట్రీ, ఎగ్జిట్ మార్గాలు వేర్వేరుగా ఉండేలా చూడాలని సూచించారు. రాబోయే ఎన్నికల సమయంలో గర్భిణీ స్త్రీలకు హోమ్ ఓటింగ్ సదుపాయం అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు. సమావేశంలో డీఆర్ఓ రాము నాయక్, ఆర్డీఓలు విశ్వనాథ్, నరసింహులు, శివనాగజ్యోతి, కాంగ్రెస్ నాయకుడు సయ్యద్ రియాజ్ బాషా, వైసీపీ ప్రతినిధి సాయిరాం రెడ్డి, టీడీపీ నాయకులు ప్రసాద్ రెడ్డి, శివరాం రెడ్డి, బీజేపీ నాయకుడు కసెట్టి చంద్రశేఖర్, సీపీఐ నాయకుడు నరసింహులు, బీఎస్పీ నాయకుడు కె. శ్రీనివాసులు, ఆమ్ ఆద్మీ పార్టీ నాయకుడు ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

# ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం పత్తి రైతుల సదస్సు సమ్మేళన జయప్రదం చేయండి. సిపిఐ రైతు సంఘం



మన గళం కోడుమూరు: కర్నూలు జిల్లా కోడుమూరు పట్టణ సమీపంలోని సిపిఐ కార్యాలయం ముందు రైతు సంఘం నిర్వహించిన రైతు సంఘం పత్తి సమ్మేళన సదస్సు సంబంధించి కరపత్రాలు విడుదల చేయడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిపిఐ మండల కార్యదర్శి రాజు మాట్లాడుతూ అధిక వర్షాల వల్ల నష్టపోయినటువంటి రైతులకు ఎకరాకు 50 వేలు నష్టపరిహారం చెల్లించాలని అదేవిధంగా పత్తి వరి సత్య మొక్కజొన్న సజ్జ వంటి తదితరుల పంటలు వర్షాల తుఫాను వలన నష్టపోయిన రైతులను గాని ఆదుకోవాలని వారన్నారు చెయ్యాలని పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు లేక రైతుల ఆత్మహత్యలు చేసుకుంటూ ఇబ్బందులకు గురిబడుతున్నారు బ్యాంకులలో క్రాప్ లోన్లు కట్టలేక ఆత్మహత్యలు చేసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని వారన్నారు ఈ నెల 18,19 నా జరిగే పత్తి సదస్సు నీ జయప్రదం చెయ్యాలని కోరారు ఈ కార్యక్రమంలో రైతు సంఘం అధ్యక్షుడు వర్కర్ రాముడు తదితరులు రైతులు పాల్గొన్నారు

# సంపాదకీయం

ఎగిసిపోతున్న విద్యా ఫీజులు
- మధ్యతరగతి కలలను మింగేస్తున్న భారాలు
- ప్రైవేట్ విద్య ఖర్చు కట్టడి తప్పనిసరి
- విద్య వాణిజ్యమా? బాధ్యత ఎవరిది?

చదువు అంటే మనుగడకు ఆయుధం. కానీ కాలం మారిందిబీ ఇప్పుడు చదువు అంటే అప్పుల బానిసైన భవిష్యత్తు. ప్రాథమిక పాఠశాల నుండి ఉన్నత విద్య వరకు ఫీజులు అమాంతం పెరిగిపోయి, మధ్యతరగతి కుటుంబాల ఆర్థిక స్తోమతను ఢీకొడుతున్నాయి. ప్రతి విద్యా సంవత్సరం ప్రారంభం అంటే తల్లిదండ్రులకు సంతోషకరమైనది కాదు, భయంకరమైన ఆర్థిక భారాల కాలం. విద్యను సేవగా కాకుండా లాభాత్మక వ్యాపారంగా మార్చిన వ్యవస్థపై ప్రశ్నలు వెల్లువెత్తుతున్నాయి.

ఒకప్పటి ప్రభుత్వ పాఠశాలలు సాధారణ ప్రజల విద్యా అవలంబన. కానీ నేటి పరిస్థితుల్లో నాణ్యతాభావం, మౌలిక సదుపాయాల లేకపోవడం, ఫలితాలపై సందేహాలు వంటి కారణాలతో తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రైవేట్ స్కూళ్లకు పంపడం తప్ప మరో మార్గం కనిపించడంలేదు. ఈ అవకాశాన్ని ప్రైవేట్ విద్యాసంస్థలు పూర్తిగా వాణిజ్యీకరించడంతో నెలకు జీతం వచ్చే కుటుంబానికి పిల్లల చదువు ఖర్చు "ఐశ్వర్యవంతమైన కర్తవ్యంగా" మారింది.

పాఠశాలల్లో ఫీజుల పేరే ఎన్నో ట్యూషన్ ఫీ, అడ్మిషన్ ఫీ, యాక్టివిటీ ఫీ, డెవలప్మెంట్ ఫీ, బిల్డింగ్ ఫండ్, ట్రాన్స్‌పోర్ట్ ఫీ%ర్% ఇలా పేర్లు మాత్రమే మారతాయి కానీ కరెన్సీ వెళ్లేది మాత్రం తల్లిదండ్రుల జేబులోనుండే. %ాఖ+% నుంచే సంవత్సరానికి లక్ష రూపాయలు ఖర్చు పెట్టాల్సి వస్తున్న వేళ, విద్య మౌలిక హక్కు అంటున్న భావన ఎక్కడ నిలబడుతుంది?

ఉన్నత విద్యలో పరిస్థితి మరింత దారుణం. ఇంజనీరింగ్, మెడిసిన్, మేనేజ్‌మెంట్ వంటి కోర్సుల్లో ఫీజులు సామాన్య కుటుంబ సామర్థ్యాన్ని మించి ఉన్నాయి. డొనేషన్ల పేరిట తీసుకునే రూపాయి విలువలు కోట్లలో తిరుగుతున్నాయి. చదువు పూర్తయిన వెంటనే దశాబ్దాల పాటు స్టూడెంట్ లోన్లు తీర్చుకోవాల్సిన బాధ్యత యువత భుజాలపై పడుతోంది. చదువు జీవితం మార్చాలని ఉండగా, జీవితాన్ని అప్పులోకి నెడుతోంది.

ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఫీజు నియంత్రణ కమిటీలు, నియమాలు కాగితాలపైనే మిగిలిపోయాయి. పర్యవేక్షణలో లోపాలు, రాజకీయ ప్రభావం, ప్రైవేట్ యాజమాన్యాల ఒత్తిడి కారణంగా ఫీజు కట్టడిపై చర్యలు సడలిపోయాయి. కొందరు పాఠశాలలు, కళాశాలలు చట్టాలకు ధిక్కారం పలుకుతూ ఎటువంటి పారదర్శకత లేకుండా ఫీజులను నిర్ణయిస్తున్నాయి. తల్లిదండ్రులు ప్రశ్నిస్తే, "ఇష్టం లేని వారు తీసుకెళ్లండి పిల్లలను" అనే ధోరణి మరింత బాధాకరం.

విద్యా వ్యవస్థలో దీర్ఘకాలిక పరిష్కారానికి ప్రభుత్వ పాఠశాలల బలోపేతం తప్పనిసరి. అవి నాణ్యత, సౌకర్యాలు, బోధనా ప్రమాణాలను పెంచి, ప్రైవేట్ వ్యవస్థకు ప్రత్యామ్నాయంగా నిలవాలి. విద్యను వ్యాపారంగా చూసే ధోరణి తగ్గాలంటే ప్రభుత్వ రంగం పోటీగా నిలబడాలి. లేదంటే ప్రైవేట్ అధికారం తొలగకపోగా, ఫీజుల పెరుగుదల ఎప్పటికీ నియంత్రణలోకి రాదు.

తల్లిదండ్రులు కూడా మారాలి. ప్రదర్శనల కోసం పాఠశాలల గ్లామర్, ఇంగ్లిష్ యాక్సెంట్, ఎయిర్‌కండిషన్ క్లాస్‌రూమ్స్ కంటే బోధన నాణ్యత, విలువలు, అభ్యాస పద్ధతులను గుర్తించాలి. విద్యార్థుల భవిష్యత్తు కేవలం "పొదుపు చేయలేని విలాస ఖర్చు"గా మారకూడదు. విలువలతో కూడిన విద్యే సమాజానికి పునాది.

విద్య అందరికీ చేరాలి అంటే ఫీజుల కట్టడి అవసరం. లేనిపక్షంలో ధనవంతులకు మాత్రమే నాణ్యమైన విద్య, మిగతావారికి అవకాశాల లేమి అనే అసమాన సమాజం ఏర్పడుతుంది. విద్య వ్యాపారం కాదు.. సమాజ నిర్మాణం అనే నమ్మకాన్ని కాగితాల నుండి కార్యచరణలోకి తీసుకురావాల్సిన సమయం ఇదే.

## ప్రభుత్వ వైద్యకళాశాలల ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా కొనసాగుతున్న ప్రజా ఉద్యమం

మన గళం కోడుమూరు: రాష్ట్రంలో ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైఎస్ఆర్‌సీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పిలుపు మేరకు కోడుమూరు నియోజకవర్గంలో కోటి సంతకాల 'ప్రజా ఉద్యమం' చురుగ్గా కొనసాగుతోంది. వైఎస్ఆర్‌సీపీ ఎస్ఈసీ సభ్యుడు కోట్ల హర్షవర్ధన్‌రెడ్డి ఆదేశాల మేరకు గురువారం కోడుమూరు మండలం ముడుములగుర్తి గ్రామంలో వైఎస్ఆర్‌సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ డాక్టర్ ఆదిమూలపు సతీష్ ఆధ్వర్యంలో రచ్చబండ- కోటి సంతకాల సేకరణ చేపట్టారు. ఈ సందర్భంగా ఆదిమూలపు సతీష్ మాట్లాడుతూ.. పేద విద్యార్థులకు వైద్యవిద్య, ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందుబాటులోకి తేవాలనే సంకల్పంతో వైఎస్ఆర్‌సీపీ ప్రభుత్వ హయాంలో 17 వైద్య కళాశాలలను మంజూరు చేస్తే, ఇపుడు వాటిని పిపిపి విధానంలో ప్రయివేటుకు కట్టబెట్టే కుట్రలను కూటమి ప్రభుత్వం చేయడం దుర్మార్గమన్నారు. దీనిపై గ్రామస్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు 45 రోజులపాటు కోటి సంతకాల సేకరణ చేపడుతున్నామన్నారు. బిజెపి పాలిత ఏ రాష్ట్రంలోనైనా ప్రభుత్వ కాలేజీలను ప్రయివేటుకు అప్పగించారా? అని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో

మండల కన్వీనర్ రమేష్ నాయుడు, రైతు విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి



కృష్ణారెడ్డి, వైఎస్ఆర్సిపి నాయకులు శ్రీనివాస్ రెడ్డి , నాగేశ్వర్ రెడ్డి, సోమేశ్వర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, కోడుమూరు నియోజకవర్గ టీచర్స్ విభాగం అధ్యక్షులు సురేందర్ రెడ్డి , భాస్కర్ రెడ్డి, గొల్ల మనోహర్, కోట్ల దేవన్న, గొల్ల నడప మద్దిలేటి, పాలిదాస్ మద్దిలేటి , బోయ ఈశ్వరప్ప , కురువయ్యస్వాములు గ్రామ ప్రజలు పాల్గొన్నారు

## పేద విద్యార్థులకు వైద్య విద్య దూరం

మనగళం,కర్నూలు సిటీ : పబ్లిక్ ప్రైవేట్ పార్ట్నర్షిప్ తో వైద్య కళాశాలలు ఏర్పాటు చేసినట్లయితే ప్రజా వైద్యం దెబ్బతింటుందని, పేద విద్యార్థులకు వైద్య విద్య దూరం అవుతుందని డాక్టర్ రామ గోపాల్ గారు, ఆలిండియా లాయర్స్ అసోసియేషన్ నాయకులు వెంకటస్వామి ఆందోళన వ్యక్తం చేశారు. ఈ మేరకు జనవిజ్ఞాన వేదిక కర్నూలు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పబ్లిక్ ప్రైవేట్ పార్ట్నర్షిప్ నందు వైద్య కళాశాలలోనూ ఏర్పాటు చేయడం వల్ల కలిగే పరిణామాల పైన డాక్టర్ గేయానంద్ రచించినటువంటి పుస్తకాన్ని గురువారం వారు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మెడికల్ కళాశాలలు పూర్తిగా ప్రభుత్వ రంగంలో ఏర్పాటు చేసి నాణ్యమైన విద్యను అందించాలని డిమాండ్ చేశారు. విద్యా ,వైద్యం ,పూర్తిగా ప్రభుత్వమే నిర్వహించాలన్నారు. జనవిజ్ఞాన వేదిక అధ్యక్ష కార్యదర్శులు సుధీర్ రాజు, ఖాజా హుస్సేన్ మాట్లాడుతూ వైద్య కళాశాలలను ప్రభుత్వం ఆధ్వర్యంలోనే



కొనసాగాలని కోరారు. వైద్య కళాశాలలో తగిన పరికరాలు టీచింగ్ ,నాన్ టీచింగ్ సిబ్బందిని నియమించాలని, అన్ని వసతులు ఏర్పాటు చేయాలని కోరారు.

## చైన్‌స్నాచింగ్ గ్యాంగుల కొత్త పన్నాగం

**- ఎలక్ట్రిక్ బైక్స్‌తో వేగం, శబ్దం లేకుండా పారిపోతున్నారు**

(విజయవాడ, 05 నవంబర్ 2025 : మనగళం,: తెలుగు రాష్ట్రాల్లో చైన్‌స్నాచింగ్ కేసులు నూతన రూపంలో పెరుగుతున్నాయి. ఇప్పటి వరకు మోటార్‌సైకిళ్లపై దొంగలు వచ్చి ఘటనలకు పాల్పడితే, ఇప్పుడు ఎలక్ట్రిక్ బైక్స్‌ను వినియోగించడం ప్రారంభించారు. శబ్దం రాకపోవడం, నెంబర్‌ప్లేట్లు మార్చడం, సీసీటీవీలో గుర్తుపట్టలేనంత వేగంగా వెళ్లిపోవడం వలన పోలీసులు కూడా ట్రేస్ చేయడం కష్టమవుతోంది.



విజయవాడ, గుంటూరు, హైదరాబాద్, వరంగల్, విజయనగరం లాంటి నగరాల్లో గత మూడువారాల్లో జరిగిన చైన్‌స్నాచింగ్ కేసుల్లో ఇదే విధానం కనిపించింది. ఇద్దరు వ్యక్తులు హెల్మెట్ ధరించి ఎలక్ట్రిక్ స్కూటర్ లేదా ఇ-బైక్‌పై వచ్చి గొలుసు లాక్కెళ్లి, సన్నగా ఉన్న వీధుల్లోకి మలుపు తీసుకుని అదృశ్యమవుతున్నారు. ఈ గ్యాంగులు ఒక రాత్రిలోనే పలు ప్రాంతాల్లో దాడులు చేయడం కూడా పోలీసులు వెల్లడించారు.

ఇ-బైక్స్ %ఊూ% ద్వారా ట్రాక్ చేయడం కష్టం కావడం, ఇంధనం అవసరం లేకపోవడం, లోపలి వీధుల్లో వేగంగా సంచరించడం వీటిని నేరాలకు అనుకూల సాధనంగా మార్చింది. అంతేకాక, ఈ బైక్స్‌ను గంటల వారీకి రెంట్‌పై తీసుకోవడం వల్ల అసలు యూజర్‌ను గుర్తించడంలో పోలీసులు ఇబ్బంది పడుతున్నారు.

పోలీసులు నగరాల్లో వేగ పర్యవేక్షణ, మొబైల్ పట్రోలింగ్, సివిల్ డ్రెస్సులో పహారా వంటి చర్యలు చేపడుతున్నారు. రాత్రివేళల్లో ఆభరణాలతో బయటకు రావడం తగ్గించాలని, వీలైతే పబ్లిక్ ట్రాన్స్‌పోర్ట్ లేదా రద్దీ ప్రాంతాల్లోనే ప్రయాణించాలనీ సూచించారు. సంఘటన వెంటనే ఫిర్యాదు చేస్తే, సీసీటీవీ రూట్ మ్యాప్ అనుసరించి నేరగాళ్లను పట్టుకోవడం సులభమవుతుందని అన్నారు.

ఇలాంటి సంఘటనల్లో సత్ఫలితాలు సాధించడానికి నగరాల సీసీటీవీ నెట్‌వర్క్, కమాండ్ కంట్రోల్ సెంటర్ల పనితీరును మరింత బలోపేతం చేయాలని నిపుణులు సూచిస్తున్నారు. ముఖ్యంగా రెంటల్ ఇ-బైక్స్ కంపెనీలు కస్టమర్ రిజిస్ట్రేషన్, %ఖ్జ% విధానాలను కఠినతరం చేయాలని డిమాండ్ చేస్తున్నారు.

చైన్‌స్నాచింగ్ ఒక చిన్న నేరం కాదు. బాధితుల్లో మానసిక భయం, శారీరక గాయాలు, జీవితాంతం మానసిక దెబ్బ వంటి ప్రభావాలు ఉంటాయి. క్రైమ్ రూపం మారుతున్న క్రమంలో, పోలీసుల వ్యూహాలకూ, ప్రజల అప్రమత్తతకూ మార్పు తప్పనిసరి. నేరగాళ్లు టెక్నాలజీని ఉపయోగిస్తే, చట్టం మరింత ముందుండాలి.

## దిగొచ్చిన బిట్ కాయిన్ ధర..!

ముంబై, నవంబర్ 6, మనగళం : 2025లో బిట్‌కాయిన్ ధర 100000 డాలర్ల దిగువకు భారీగా పడిపోయింది. అప్పులపై ట్రేడింగ్, భారీ లిక్విడేషన్లు ఈ పతనానికి ప్రధాన కారణం. క్రిప్టో మార్కెట్ విలువను 1 ట్రిలియన్ డాలర్ల పైగా తగ్గించింది. నిపుణుల అభిప్రాయం ప్రకారం, ఇది బిట్‌కాయిన్ బలహీనత కాదు, మార్కెట్ అస్థిరత. 2025లో బిట్‌కాయిన్ ధర భారీగా తగ్గింది. జూన్‌లో బిట్‌కాయిన్ మొదటిసారిగా 100,000 డాలర్లు (రూ. 83 లక్షల కంటే తక్కువ) కంటే తక్కువకు పడిపోయింది. అక్టోబర్ ప్రారంభంలో దాని గరిష్ట స్థాయి నుండి ఇది దాదాపు 20 శాతం తగ్గింది. ఈ తగ్గుదల మొత్తం క్రిప్టో మార్కెట్ మొత్తం విలువను 1 ట్రిలియన్ డాలర్ల (సుమారు రూ. 83 లక్షల కోట్లు) కంటే ఎక్కువగా తుడిచిపెట్టింది. నిపుణుల అభిప్రాయం ప్రకారం.. ఈ క్షీణత బిట్‌కాయిన్ బలహీనపడటం వల్ల కాదు. అరువు తెచ్చుకున్న నిధులపై ట్రేడింగ్ కారణంగా ఉంది. దీనివల్ల మార్కెట్లో అస్థిరత సెషన్ పెరిగింది. ఫలితంగా బిట్‌కాయిన్ మాత్రమే కాకుండా ఇతర క్రిప్టో కరెన్సీలు కూడా మార్కెట్లో క్షీణతను చూస్తున్నాయి. నివేదికల ప్రకారం.. ప్రతిరోజూ దాదాపు 3 లక్షల మంది వ్యాపారుల ఖాతాలను బలవంతంగా మూసివేస్తున్నారు. అక్టోబర్ 10న20 బిలియన్ డాలర్ల లిక్విడేషన్ కనిపించింది. ఇది పెద్ద పతనానికి దారితీసింది. చాలా మంది నిపుణుల అభిప్రాయం ప్రకారం.. రుణాలు తీసుకోవడం ఒక వ్యసనం. ఒక సాధారణ వార్త కూడా మార్కెట్లో భూకంపానికి కారణమవుతుంది. పెట్టుబడిదారులు పెద్ద కొనుగోళ్లు చేస్తారు లేదా అమ్మకాల సెషన్‌ను ప్రారంభిస్తారు. మార్కెట్లో పెద్ద హెచ్చుతగ్గులు ఉన్నాయి. డేటా సంస్థ గ్లాస్‌నోడ్ ప్రకారం.. బిట్‌కాయిన్ 109,000 డాలర్ల మద్దతు స్థాయిని అధిగమించి ఇప్పుడు 103,500 డాలర్ల దగ్గర ట్రేడవుతోంది. తదుపరి మద్దతు స్థాయి 99,000 డాలర్ల దగ్గర ఉంది. మార్కెట్ పడిపోతే ఈ మద్దతు ధర భద్రతా వలయంగా పనిచేస్తుంది. క్రిప్టోక్వాంట్ డేటా ప్రకారం.. హాస్, నవ్సే, గాస్ వంటి స్వల్పకాలిక వ్యాపారుల కారణంగా మార్కెట్ భారీ నష్టాలను చవిచూస్తోంది. ఈ నివేదిక ప్రకారం.. ఈరోజే దాదాపు 30,000 బిట్‌కాయిన్‌ల నష్టం కనిపించింది. ఇది పెట్టుబడిదారులను భయపెట్టింది. అనే సూచిక 1 దగ్గర ఉంది. లాభాల స్వీకరణ కారణంగా ఈ నష్టం జరిగిందని నిపుణులు భావిస్తున్నారు. రీసెర్చ్‌లో చీఫ్ అనలిస్ట్ సీన్ యంగ్ ప్రకారం.. పెద్ద కంపెనీలు నిరంతరం బిట్‌కాయిన్‌ను కొనుగోలు చేస్తున్నాయి. యుఎస్-చైనా వాణిజ్య ఒప్పందం, స్టాక్ మార్కెట్‌లో మెరుగుదల, క్రిప్టో మార్కెట్‌లో మెరుగుదల నవంబర్‌లో మెరుగుపడే అవకాశం ఉంది. నిపుణుల అభిప్రాయం ప్రకారం.. మార్కెట్ ప్రస్తుతం ముఖ్యమైన 111,000 డాలర్ల 113,000 డాలర్ల స్థాయిల మధ్య ఉంది. బిట్‌కాయిన్ ఈ స్థాయిని అధిగమించినట్లయితే బుల్లిష్ ట్రెండ్‌ను చూడవచ్చు

## మళ్లీ పెరిగిన బంగారం, వెండి ధరలు..



న్యూఢిల్లీ, నవంబర్ 6 ,మనగళం : :బంగారం ధరలు ఇటీవల కాలంలో భారీగా పెరిగిన విషయం తెలిసిందే.. నాన్ స్టాప్‌గా రికార్డు స్థాయిలో పెరుగుతూ వచ్చిన పసిడి ధరలు.. లక్షా 30 వేల మార్క్ దాటాయి.. ఆ తర్వాత దాదాపు 10 వేల వరకు తగ్గుముఖం పట్టాయి.. అంతేకాకుండా.. ధరల్లో హెచ్చు తగ్గులు నమోదవుతున్నాయి. ఒక్కో రోజు బంగారం, వెండి ధర తగ్గితే.. మరికొన్ని రోజులు పెరుగుతూ వస్తాయి. తాజాగా.. బంగారం, వెండి ధరలు పెరిగాయి.. గురువారం 24 క్యారెట్ల బంగారం పది గ్రాములపై రూ.430 మేర ధర పెరిగింది.పలు వెబ్‌సైట్ల ఆధారంగా.. గురువారం (నవంబర్ 06 2025) ఉదయం నమోదైన ధరల ప్రకారం.. దేశీయంగా బంగారం, వెండి రేట్లు ఈ కింది విధంగా ఉన్నాయి..24 క్యారెట్ల బంగారం 10 గ్రాముల ధర రూ.430 పెరిగి.. రూ.1,21,910 కి చేరింది.22 క్యారెట్ల గోల్డ్ 10 గ్రాములు రూ.400 పెరిగి.. రూ.1,11,750 కి పెరిగింది.వెండి కిలో రేటు రూ.1000 పెరిగి.. రూ.1,51,500 లుగా ఉంది.తెలుగు రాష్ట్రాల్లో, ప్రధాన నగరాల్లో బంగారం ధరలు ఇలా..హైదరాబాద్‌లో 24 క్యారెట్ల పది గ్రాముల బంగారం ధర రూ.1,21,910 ఉండగా.. 22 క్యారెట్ల 10గ్రాముల ధర రూ.1,11,750 గా ఉంది.. కిలో వెండి ధర రూ.1,64,000 లుగా ఉంది.విజయవాడ, విశాఖపట్నంలో 24 క్యారెట్ల గోల్డ్ పది గ్రాముల ధర రూ.1,21,910, 22 క్యారెట్ల ధర రూ.1,11,750 గా ఉంది.. కిలో వెండి ధర రూ.1,64,000 లుగా ఉంది.ఢిల్లీలో 24 క్యారెట్ల గోల్డ్ రేటు రూ.1,22,060, 22 క్యారెట్లు రూ.1,11,900 గా ఉంది. వెండి కిలో ధర రూ.1,51,500లుగా ఉంది.ముంబైలో 24 క్యారెట్ల ధర రూ.1,21,910, 22 క్యారెట్లు రూ.1,11,750 గా ఉంది. వెండి కిలో ధర రూ.1,51,500 లుగా ఉంది.చెన్నైలో 24 క్యారెట్ల ధర రూ.1,22,730, 22 క్యారెట్ల ధర రూ.1,12,500 గా ఉంది. వెండి కిలో ధర రూ.1,64,000లుగా ఉంది. బెంగళూరులో 24 క్యారెట్ల ధర రూ.1,21,910, 22 క్యారెట్ల ధర రూ.1,11,750 గా ఉంది. వెండి కిలో ధర రూ.1,51,500లుగా ఉంది. కాగా.. బంగారం, వెండి ధరలు అన్ని నగరాల్లో ఒకే విధంగా ఉండవు. స్థానిక డిమాండ్, సరఫరా, అలాగే రాష్ట్ర పన్నులు, తదితర అంశాల ప్రకారం మారుతుంటాయి.. అందుకే అన్ని ప్రధాన నగరాల్లో కూడా ధరల్లో వ్యత్యాసాలు ఉంటాయి. ఒకవేళ మీకు బంగారం, వెండి ధరల లేటెస్ట్ అప్‌డేట్ గురించి తెలుసుకోవాలంటే ఈ మొబైల్ నెంబర్‌కు 8955664433కు మిస్డ్ కాల్ ఇవ్వవచ్చు.

# రూ. 6తో రూ. 40,00,000 బెనిఫిట్..




న్యూఢిల్లీ, నవంబర్ 6 ,మనగళం : స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో అకౌంట్ చాలా మందికి ఉంటుంది. ఎస్‌బీఐలో ఖాతా ఉంటే తమ డబ్బులు సురక్షితమని భావిస్తారు. కానీ, ఆ ఖాతా ద్వారా వచ్చే చాలా రకాల బెనిఫిట్స్ గురించి చాలా మందికి తెలియదనే చెప్పాలి. ఎందుకంటే ఎస్‌బీఐ ఖాతా ద్వారా రోజుకు రూ.5.48 చెల్లిస్తూ ఏకంగా రూ.40 లక్షల బెనిఫిట్ పొందవచ్చు. సేవింగ్స్ అకౌంట్ ఉన్న బ్యాంకుల్లోనూ ఈ సదుపాయాన్ని పొందొచ్చు. మరి అది ఎలాగో తెలుసుకుందాం.ఇంటి నుంచి బయటకు వెళ్లినప్పుడు మనకు తెలియకుండానే చాలా రకాల ఖర్చులు చేస్తుంటాం. ఒక కాఫీ తాగితేనే రూ.20 ఖర్చవుతుంది. అదే దోసే, బజ్జి వంటివి తింటే రూ.50 ఆపైనే అవుతుంది. కానీ, మీ జీవితానికి భరోసా కల్పించేందుకు అయ్యే ఖర్చు ఎంతో తెలుసా కేవలం రోజుకు రూ.5.48. అవునండీ ఇది నిజమే. మీ బ్యాంక్ సేవింగ్స్ అకౌంట్ ద్వారానే రోజుకు రూ.6 కన్నా తక్కవ చెల్లించి ఏకంగా రూ.40 లక్షల బెనిఫిట్ పొందవచ్చు. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా తమ ఖాతాదారులకు ఈ సౌకర్యాన్ని అందిస్తోంది. రూ.40 లక్షల బీమా భరోసా ఎలా పొందాలి అనే వివరాలు ఈ కథనం ద్వారా తెలుసుకుందాం. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (%ూదీ×%) తమ అనుబంధ సంస్థ ఎస్‌బీఐ జనరల్ ఇన్సూరెన్స్ భాగస్వామ్యంతో తమ ఖాతాదారులకు సమగ్రమైన, చౌకైన వ్యక్తిగత ప్రమాద బీమా పాలసీని అందిస్తోంది. అనుకోని ప్రమాదాలతో తమ కుటుంబం ఆర్థికంగా చితికిపోకుండా కాపాడుకునేందుకు ఖాతాదారులకు అద్భుతమైన అవకాశం కల్పిస్తోంది. పర్సనల్ యాక్సిడెంట్ ఇన్సూరెన్స్ అందిస్తోంది. ఈ పాలసీ కోసం ఏడాదికి రూ.2000 ప్రీమియం చెల్లించాల్సి ఉంటుంది. అంటే రోజుకు రూ.6 కన్నా తక్కువే (రూ.5.48 మాత్రమే) చెల్లిస్తే సరిపోతుంది. దీంతో ఏకంగా రూ.40,00,000 భరోసా లభిస్తుంది.ఏదైనా ప్రమాదం జరిగినా లేదా ఆఖరకు పాము కాటుతో మరణించినా బాధితుడి సూచించిన నామినీకి ఏకంగా రూ.40 లక్షలు ఎస్‌బీఐ అందిస్తుంది. నేరుగా వారి బ్యాంకు ఖాతాలో జమ చేస్తుంది. ఈ స్కీమ్‌లో నమోదు చేసుకుని రూ.40 లక్షల భరోసా పొందాలంటే బ్యాంకుకు వెళ్లి ఖాతాదారుడు తన సేవింగ్స్ అకౌంట్ నుంచి ప్రీమియం ఆటోమేటిక్‌గా కట్ చేసుకునేందుకు బ్యాంకుకు అనుమతించాల్సి ఉంటుంది. 18 ఏళ్ల వయసు నుంచి 65 ఏళ్ల వయసు లోపు వారికి అర్హత ఉంటుంది. రోడ్డు ప్రమాదాలు, విద్యుత్తు ప్రమాదాలు, వరదలు, భూకంపాల వంటి ప్రకృతి విపత్తులు, పాము తేలు కాటుకు సైతం ఈ బీమా వర్తిస్తుంది.ఎస్‌బీఐతో పాటుగా ఐసీఐసీఐ, యాక్సిస్, హెచ్‌డీఎఫ్‌సీ వంటి ప్రైవేట్ రంగ బ్యాంకులు సైతం ఇలాంటి ప్రమాద బీమా పథకాలను తమ ఖాతాదారులకు అందిస్తున్నాయి. మీకు కూడా బ్యాంకులో ఖాతా ఉంటే వెంటనే ఈ పాలసీని తీసుకోండి. మీరు ఎస్‌బీఐ ఖాతాదారు అయితే మీ బ్యాంక్ బ్రాంచుకు వెళ్లి అక్కడే ఉండే ఎస్‌బీఐ జనరల్ ఇన్సూరెన్స్ అడ్వైజర్‌ను కలవడమే. మీరు ఒకసారి ప్రీమియం చెల్లించడం ప్రారంభిస్తే ప్రతి ఏటా ఆటోమేటిక్‌గా ప్రీమియం చెల్లించేలా ఆప్షన్ ఎంచుకోవచ్చు. ఏడాదికి రూ.2000తో రూ.40 లక్షల బెనిఫిట్ పొందొచ్చు. లేదంటే రూ.1000 కడితే రూ.20 లక్షల బీమా ఉంటుంది, అదికూడా కాకుంటా రూ. 100 చెల్లిస్తే రూ.2 లక్షల బీమా సౌకర్యం లభిస్తుంది.

## అనిల్ అంబానీకి ఈడీ పిలుపు..




ముంబై, నవంబర్ 6 ,మనగళం : ఈ నెల 14న విచారణకు హాజరుకావాలని ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (%జుణ%) గురువారం రిలయన్స్ ఏడీఏ గ్రూప్ చీఫ్ అనిల్ అంబానీకి సమన్లు జారీ చేసింది. బ్యాంకు మోసం, మనీలాండరింగ్ కేసులో వచ్చేవారం విచారణకు రావాలని సమన్లు జారీ చేసినట్లుగా వార్తా సంస్థ పీటీఐ పేర్కొంది. అనిల్ అంబానీని ఆగస్టులో కేంద్ర దర్యాప్తు సంస్థ ప్రశ్నించిన విషయం తెలిసిందే. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో జరిగిన రుణ మోసంతో సంబంధం ఉన్న మనీలాండరింగ్ కేసులో నవంబర్ 14న విచారణకు హాజరు కావాలని అనిల్ అంబానీని కోరినట్లు సంబంధిత వర్గాలు పేర్కొన్నాయి.అంబానీ గ్రూప్ కంపెనీలపై దర్యాప్తులో భాగంగా ఈ ఏజెన్సీ ఇటీవల రూ.7,500 కోట్ల విలువైన ఆస్తులను జప్తు చేసింది. పలు సెక్షన్ల కింద సీబీఐ నమోదు చేసిన ఎఫ్ఐఆర్ ఆధారంగా ఈడీ రంగంలోకి దిగి విచారణ జరుపుతున్నది. అనిల్ అంబానీ గ్రూప్‌లోని లిస్టెడ్ కంపెనీలు స్టాక్ ఎక్స్ఛేంజ్ ఫైలింగ్‌లో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ జప్తు చేసిన ఆస్తుల్లో ఎక్కువ భాగం రిలయన్స్ కమ్యూనికేషన్స్‌కు చెందినవని తెలిపాయి. ఈ కంపెనీ ప్రస్తుతం రిజల్యూషన్ ప్రొఫెషనల్, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నేతృత్వంలోని రుణదాతల కమిటీ నియంత్రణలో ఉందని గ్రూప్ పేర్కొంది.

# ఇక జాబ్‌లెస్ ఫ్యూచరే!




న్యూఢిల్లీ, నవంబర్ 6 ,మనగళం : దేశంలో మున్ముందు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు అంతంతమాత్రంగానే ఉంటాయని మెర్సెల్లస్ ఇన్వెస్ట్‌మెంట్ మేనేజర్స్ వ్యవస్థాపకుడు, ఆ కంపెనీ చీఫ్ ఇన్వెస్ట్‌మెంట్ ఆఫీసర్ సౌరభ్ ముఖర్జియా హెచ్చరించారు. 'ఉద్యోగాల వృద్ధి ఆగిపోయింది' అంటూ ఇటీవలి ఓ పాడ్‌కాస్ట్‌లో సంచలన వ్యాఖ్యలు చేయడం గమనార్హం. నిజానికి హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, బజాజ్ ఫైనాన్స్, టైటాన్, ఏషియన్ పెయింట్స్ వంటి భారీ సంస్థలు వ్యాపార విస్తరణలో ఉన్నాయని, సహజంగా ఇలాంటప్పుడు ఉద్యోగావకాశాలు పెరగాలని, అయితే ఆటోమేషన్, వ్యయ నియంత్రణ కారణంగా పెద్దగా ఉద్యోగాలు వచ్చే వీల్లేదని అన్నారు.

ఏటా 80 లక్షల గ్రాడ్యుయేట్లు

ఏటా దేశంలో కొత్తగా 80 లక్షల గ్రాడ్యుయేట్లు ఉద్యోగాల కోసం అన్వేషణ మొదలు పెడుతున్నారని, కానీ వారి కలలకు, ఉన్న అవకాశాలకూ పొంతనే లేకుండా పోతున్నదని సౌరభ్ తెలిపారు. దీంతో కొన్నేండ్లలో దేశ యువత, ముఖ్యంగా మధ్యతరగతివారు ఉద్యోగాల్లేని ప్రపంచాన్ని ఎదుర్కోవాల్సి ఉంటుందన్నారు. ఇప్పటికే సంప్రదాయ ఉద్యోగాల స్థానంలో యాంత్రిక సామర్థ్యాలు వచ్చాయని, మున్ముందు ఈ ధోరణి పెరిగి అంతటా మానవ వనరుల వినియోగం తగ్గిపోవచ్చని ఆందోళన వ్యక్తం చేశారు.గతంలో మనుషుల ద్వారా నడిచిన వ్యవస్థలన్నీ ఇప్పుడు సాంకేతికత ఆధారంగా నడుస్తున్నాయని గుర్తుచేశారు. మారుతున్న మార్కెట్ ముఖచిత్రం, అవసరాలు కూడా కంపెనీలను టెక్నాలజీపై ఎక్కువ ఆధారపడేలా చేస్తున్నాయని, దీనివల్ల ఉద్యోగులకు ముప్పేనని హెచ్చరించారు. ప్రస్తుతం చాలా రంగాల్లో గిగ్ వర్కర్లు వచ్చేశారని, ఇది కూడా జాబ్‌లెస్ ఫ్యూచర్‌కు నిదర్శనమేనన్నారు. మొత్తానికి భావితరాలను చిన్నప్పట్నుంచే మారుతున్న పరిస్థితులకు తగ్గట్టుగా సిద్ధం చేయాల్సిన అవసరం ఉందని సూచించారు.

## హైదరాబాద్, బెంగళూరు జీసీసీ ఆధిపత్యం




ముంబై, నవంబర్ 6 ,మనగళం : గ్లోబల్ క్యాపబిలిటీ సెంటర్ల అడ్డాగా హైదరాబాద్, బెంగళూర్ల హవా కొనసాగతున్నది. ఇప్పటికీ దేశంలోని ప్రతీ 10 జీసీసీల్లో 7 సెంటర్ల నాయకత్వం ఈ రెండు నగరాల ఆధారంగానే పనిచేస్తున్నది మరి. ఈ మేరకు బుధవారం క్వెస్ కార్ప్ 'ఇండియాస్ జీసీసీ-ఐటీ టాలెంట్ ట్రెండ్స్ 2025: న్యూ ఎంట్రెంట్స్ షేపింగ్ ఇండియాస్ క్యాపబిలిటీ ఎవల్యూషన్' పేరిట విడుదలైన నివేదిక తెలియజేసింది. నాయకత్వం దృష్టి ఎక్కువగా హైదరాబాద్, బెంగళూరు వ్యాప్తంగానే ఉంటున్నదని స్పష్టం చేసింది.సంస్థాగతంగా కొత్త ఉద్యోగులు, సేవలు, సైప్లల కోసం గత ఏడాదితో పోల్చితే 42 శాతం ఎక్కువగా అభ్యర్థనలు ఈసారి హైదరాబాద్ నుంచి పెరిగినట్టు ఈ నివేదిక తెలిపింది. 6-8 శాతం పోటీతత్వ ప్రీమియం ఇక్కడ ఆకర్షణీయంగా కనిపిస్తున్నది. నిజానికి దేశవ్యాప్తంగా జీసీసీలను ఆకట్టుకుంటున్న నగరాల్లో హైదరాబాద్‌తోపాటు బెంగళూరు ముందు వరుసలో ఉంటున్నాయని ఎప్పట్నుంచే అనేక సర్వేలు చెప్తూనే ఉన్నాయి. ఈ క్రమంలో తాజా సర్వే అందుకు మరోసారి అద్దం పట్టింది. ఇదిలావుంటే బెంగళూరు ప్రతిభావంతులకు కేరాఫ్ అడ్రస్‌గా నిలుస్తున్నది. ఈ క్రమంలోనే మార్కెట్ సగటును మించి ఇక్కడి వ్యయ సూచీ 8-10 శాతం పలుకుతున్నది.చెన్నై కూడా ఫైనాన్స్, రిస్క్, కంట్రోల్-ఓరియెంటెడ్ వర్క్ కోసం జీసీసీలకు ఓ చక్కని ఎంపికగా ఎదుగుతుండటం గమనార్హం. ఈ కోణంలో దాదాపు 94 శాతం రిటెన్షన్ లెవల్స్‌ను చెన్నై సొంతం చేసుకున్నది. దేశంలోని ప్రథమ శ్రేణి నగరాల్లో ఇదే అత్యధికం. అనలిటిక్స్, క్వాలిటీ అస్యూరెన్స్‌ల్లో పుణె బలపడుతుండగా.. ద్వితీయ శ్రేణి నగరాల్లో కొచ్చి, కోయంబత్తూర్, అహ్మదాబాద్, ఇండోర్ ముందు వరుసలో ఉన్నాయి. ఇదిలావుంటే 'ఇండియా న్యూ జీసీసీ టాలెంట్ ట్రెండ్స్ 2025: ఫ్రం కెపాసిటీ టు క్యాపబిలిటీ' ఆధారంగా మరో రిసెర్చ్ రిపోర్టును కూడా క్వెస్ కార్ప్ విడుదల చేసింది. ఇందులో టెక్నాలజీ వంటి కీలక రంగాల్లో నైపుణ్యం కొరత కనిపిస్తున్నట్టు తేలింది.

# జపాన్ ఆటో కంపెనీలు భారత్‌వైపు మొగ్గు!

న్యూఢిల్లీ, నవంబర్ 6 ,మనగళం : జపాన్‌కు చెందిన ప్రముఖ ఆటో మొబైల్ కంపెనీలు టయోటా, హోండా, సుజుకి భారత్‌లో భారీ పెట్టబడులు పెట్టనున్నాయి. ఆయా కంపెనీలు చైనాపై ఆధారపడటాన్ని తగ్గిస్తున్న కంపెనీలు.. భారత్‌ను ప్రపంచ తయారీ కేంద్రంగా భావిస్తున్నాయి. ఈ కంపెనీలు భారత్‌లో సుమారు 11 బిలియన్లు (సుమారు రూ.90వేలకోట్లు) పెట్టుబడులు పెడుతున్నాయి. ప్రపంచంలోనే అతిపెద్ద కార్ల తయారీ సంస్థ టయోటా.. భారత్‌లో దాదాపు 40 శాతం మార్కెట్ వాటాను కలిగి ఉన్న సుజుకి రెండూ పెట్టుబడులు పెట్టినట్లుగా ప్రకటించాయి. హోండా తన ఎలక్ట్రిక్ కార్ల ఉత్పత్తి, ఎగుమతి కేంద్రంగా అభివృద్ధి చేస్తామని చెప్పింది. జపాన్ కార్ కంపెనీలు మార్కెట్‌తో పాటు తయారీ విషయంలో చైనా అంటేనే భయపడుతున్నాయి.చైనాలో ఈవీ విభాగంలో కొనసాగుతున్న ధరల యుద్ధం జపనీస్ ఆటోమేకర్స్ లాభాలు ఆర్జించడం కష్టతరంగా మారిందని నిపుణులు పేర్కొంటున్నారు. అంతేకాకుండా చైనా ఆటోమేకర్స్ ఆగ్నేయాసియాలో తమ ఉనికిని విస్తరిస్తున్నాయి. దాంతో జపాన్‌కు ప్రత్యక్షంగా సవాల్‌గా మారుతున్నది. లండన్‌లోని పెల్హామ్ స్మిథర్స్ అసోసియేట్స్‌లో ఆటో విశ్లేషకురాలు జూలీ బూట్ మాట్లాడుతూ.. చైనాకు భారత్ మెరుగైన ప్రత్యామ్నాయం. జపాన్ కంపెనీలు బీవైడీ వంటి చైనా పోటీ ఉండదని పేర్కొన్నారు. 2021-2024 మధ్య భారత్ రవాణారంగంలో (ఆటోమొబైల్స్ సహా) జపాన్ పెట్టుబడి ఏడు రెట్లు పెరిగి 294 బిలియన్ యెన్‌లకు (సుమారు రూ.16వేలకోట్లు) చేరుకుంది. అదే కాలంలో చైనాలో పెట్టుబడి 83 శాతం తగ్గి 46 బిలియన్ యెన్‌లకు చేరుకుంది.ఖర్చులను తగ్గించడానికి హైబ్రిడ్ కారు విడిభాగాల స్థానిక ఉత్పత్తిని పెంచడానికి టయోటా ప్రస్తుతం భారతీయ విక్రేతలతో కలిసి పనిచేస్తోంది. 2030 నాటికి భారతదేశంలో 15 కొత్త, అప్‌డేటెడ్ మోడల్స్‌ను ప్రారంభించాలని.. రూరల్ నెట్‌వర్క్‌ను బలోపేతం చేయాలని కంపెనీ లక్ష్యంగా పెట్టుకుంది. దక్షిణ భారత్‌లోని ప్లాంట్‌లో ఉత్పత్తి సామర్థ్యాన్ని ఏటా లక్ష వాహనాలకు పెంచుతామని, మహారాష్ట్రలో కొత్త ప్లాంట్‌ను నిర్మిస్తామని టయోటా గతేడాది ప్రకటించింది. ఇది 2030కి ముందు అందుబాటులోకి వచ్చే అవకాశం ఉంది. ఇది కంపెనీ మొత్తం సామర్థ్యాన్ని ఏటా మిలియన్ వాహనాలకుపైగా పెంచనున్నది.సుజుకి తన భారతీయ యూనిట్ మారుతి సుజుకి ద్వారా 8 బిలియన్ డాలర్లు (రూ.67వేలకోట్లు) పెట్టుబడి పెడుతోంది. భారత్‌లో ఉత్పత్తి సామర్థ్యాన్ని సంవత్సరానికి 2.5 మిలియన్ల నుంచి నాలుగు మిలియన్లకు కార్లకు పెంచనున్నది. సుజుకి అధ్యక్షుడు తోషిహిరో సుజుకి మాట్లాడుతూ.. భారత్‌ను సుజుకి ప్రపంచ ఉత్పత్తి కేంద్రంగా మార్చాలని, ఇక్కడి నుంచే ఎగుమతులను పెంచాలని తాము కోరుకుంటున్నామన్నారు.హోండా భారత్‌ను ప్రపంచ ఎలక్ట్రిక్ వాహన (%జువ%) వ్యూహంలో కీలక భాగంగా చేస్తోంది. భారత్‌లో 'జీరో సిరీస్' ఎలక్ట్రిక్ కార్లను తయారు చేసి 2027 నుంచి జపాన్, ఇతర ఆసియా దేశాలకు ఎగుమతి చేయాలని కంపెనీ యోచిస్తున్నది. భారత్ ప్రస్తుతం యూఎస్ తర్వాత తమకు రెండో కీలకమైన మార్కెట్ అని హోండా సీఈవో తోషిహిరో మిబే పేర్కొన్నారు. భారతదేశ సగటు జీడీపీ వృద్ధి 8శాతం, పీఎం మోదీ మేక్ ఇన్ ఇండియా విధానం విదేశీ కంపెనీలకు పెట్టుబడులకు ఆకర్షణీయంగా మార్కెట్ నిపుణులు భావిస్తున్నారు. చైనా కంటే భారత్ మార్కెట్‌లో జపాన్ కంపెనీలకు ఎక్కువ అవకాశాలు ఉంటాయని చెబుతున్నారు.ఎస్ఎండ్‌పీ గ్లోబల్ మొబిలిటీకి చెందిన గౌరవ్ వంగల్ ప్రకారం.. ఈ విధానం జపనీస్ కంపెనీలకు ఎంతో ప్రయోజనకరంగా ఉంటుంది. భారతీయ కంపెనీల కంటే బలవమైన ఖర్చు ప్రయోజనం ఉంటుంది. దేశీయ ఆటో కంపెనీలు టాటా మోటార్స్, మహీంద్రా అండ్ మహీంద్రా ఎస్‌యూవీ విభాగంలో వేగంగా అభివృద్ధి చెందుతున్నాయి. సుజుకి మార్కెట్ వాటాను సవాల్ చేస్తున్నాయి. కొవిడ్ మహమ్మారికి ముందు భారత ప్యాసింజర్ కార్ల మార్కెట్లో సుజుకి వాటా దాదాపు 50 శాతం ఉండేది. ప్రస్తుతం అది 40శాతానికి తగ్గింది. జపనీస్ కార్ కంపెనీలు భారత్ వైపు మొగ్గు చూపడానికి కేవలం వ్యాపారం మాత్రమే కాకుండా ప్రపంచ సరఫరా గొలుసు పునర్నిర్మాణానికి నాంది అని.. ఇకపై కేవలం ఒక ప్రధాన మార్కెట్ మాత్రమే కాకుండా రాబోయే దశాబ్దంలో జపాన్‌కు అత్యంత ముఖ్యమైన ఆటో తయారీ కేంద్రంగా మారే దిశగా భారత్ పయనిస్తోందని మార్కెట్ వర్గాలు పేర్కొంటున్నాయి.



# బాలీవుడ్ మారాలి.. సౌత్ నుంచి నేర్చుకోవాలి

ముంబై, నవంబర్ 5 : మనగళం :
బాలీవుడ్ నటి సోనాక్షి సిన్హా గురించి ప్రత్యేక పరిచయాలు అక్కర్లేదు. మరి కొద్ది రోజులలో 'జటాధర' చిత్రంతో ప్రేక్షకులని పలకరించనుంది. ప్రస్తుతం ఈ మూవీ ప్రమోషన్లలో బిజీగా ఉన్నారు. సుధీర్ బాబు హీరోగా, వెంకట్ కల్యాణ్ దర్శకత్వంలో రూపొందుతున్న ఈ చిత్రంలో సోనాక్షి కీలక పాత్రలో కనిపించనున్నారు. ఈ సినిమాతో ఆమె తొలిసారి తెలుగు ప్రేక్షకులను పలకరించబోతుండటంతో అభిమానుల్లో ఆసక్తి పెరిగింది. ఇటీవల ఇచ్చిన ఒక ఇంటర్వ్యూలో సోనాక్షి, దక్షిణాది సినీ పరిశ్రమపై ప్రశంసలు కురిపిస్తూ , బాలీవుడ్ కూడా కొన్ని అంశాల్లో మారాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు.నేను ఇంతకుముందు తమిళ సినిమా 'లింగ' లో నటించాను. చాలా ఏళ్ల తర్వాత ఇప్పుడు 'జటాధర' చిత్రంతో తెలుగు ప్రేక్షకుల ముందుకు వస్తున్నాను. నిజానికి సౌత్ ఇండస్ట్రీలో పనిచేయాలన్న ఆసక్తి నాకు ఎప్పటినుంచో ఉంది. కానీ వరుస షూటింగ్స్, డేట్స్ సర్దుబాటు సమస్యల వల్ల ఇప్పటివరకు సాధ్యపడలేదు అని సోనాక్షి తెలిపారు. సౌత్ ఫిల్మ్ ఇండస్ట్రీలో ఉన్న సమయపాలన, క్రమశిక్షణ గురించి మాట్లాడిన సోనాక్షి .. దక్షిణాది చిత్రసీమలో సమయపాలన నిజంగా అద్భుతంగా ఉంటుంది. ఉదయం 9 గంటలకు షూటింగ్ ప్రారంభిస్తే సాయంత్రం 6 గంటలకు ఖచ్చితంగా ముగిస్తారు. ఆ సమయానికి తర్వాత ఎటువంటి షూటింగ్ జరగదు.ఇది చాలా మంచి పద్ధతి. కానీ బాలీవుడ్‌లో అయితే తరచుగా అర్ధరాత్రి వరకు షూటింగ్ కొనసాగుతుంది. ఈ విషయంలో హిందీ ఫిల్మ్ ఇండస్ట్రీ తప్పకుండా మారాలి, అని స్పష్టంగా పేర్కొన్నారు. 'జటాధర' చిత్రం తెలుగు, హిందీ భాషల్లో నవంబర్ 7న విడుదల కానుంది. ఈ చిత్రంలో సోనాక్షి విలన్ పాత్రలో కనిపించబోతున్నారు. అనంతపద్మనాభ స్వామి ఆలయ రహస్యాల నేపథ్యంతో ఈ కథ సాగుతుందని చిత్ర యూనిట్ తెలిపింది. తన కెరీర్‌లో ఇంతవరకు చేయని ఒక విభిన్నమైన పాత్ర ఇదేనని సోనాక్షి చెప్పి, "ఈ రోల్ నాకు ఒక కొత్త ఛాలెంజ్‌లా అనిపించింది. దక్షిణాది ప్రేక్షకులు నన్ను ఎలా స్వీకరిస్తారో తెలుసుకోవడానికి ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నాను" అని అన్నారు. ఈ చిత్రం ద్వారా సోనాక్షి సిన్హా టాలీవుడ్ ప్రేక్షకులను ఆకట్టుకుంటుందా? అనే ఆసక్తి ఫిల్మ్ సర్కిల్స్‌లో పెరిగిపోయింది.

# ప్రభాస్, పవన్ రిజెక్ట్ చేసిన కథ రామ్‌చరణ్ వద్దకు..

హైదరాబాద్, నవంబర్ 5 :మనగళం : సినిమా ప్రపంచంలో కథల ప్రయాణం ఎప్పుడూ ఆసక్తికరంగానే ఉంటుంది. ఒక హీరో దగ్గర మొదలైన కథ, చివరికి ఇంకో హీరో చేతుల్లో పడుతూ పెద్ద హిట్‌గా మారడం సాధారణ విషయం. ఎందుకంటే హీరోలు కథను ఎంపిక చేసేటప్పుడు తమ ఇమేజ్, అభిమానుల స్పందన, మార్కెట్ లెక్కలు వంటి అంశాలను గమనిస్తారు. ఈ లెక్కల మధ్యలో చాలాసార్లు అద్భుతమైన కథలు చేతులు మారి మరొకరికి విజయం తెస్తుంటాయి. అలాంటి ఉదాహరణలలో పవర్‌స్టార్ పవన్ కళ్యాణ్, పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ వదిలేసిన కథతో మెగా పవర్‌స్టార్ రామ్ చరణ్ ఘన విజయాన్ని అందుకున్న విషయం ప్రత్యేకం. ఆ సినిమా మరెవ్వరిదీ కాదు "నాయక్".పవన్ కళ్యాణ్ కెరీర్‌లో ఎంతటి బ్లాక్‌బస్టర్‌లు ఉన్నా, ఆయన తిరస్కరించిన సినిమాల జాబితా కూడా అంతే పెద్దది. ఇడియట్, అతడు, ఇట్లు శ్రావణి సుబ్రమణ్యం, పోకిరి, అమ్మానాన్న ఓ తమిళ అమ్మాయి వంటి చిత్రాలు మొదట ఆయనకే వెళ్లి చివరికి ఇతర హీరోల చేతిలో భారీ విజయాలు సాధించాయి. అదే విధంగా ప్రభాస్ కూడా ఒక్కడు, దిల్, ఆర్య, బృందావనం, డాన్ శీను, ఊసరవెల్లి వంటి సినిమాలను వివిధ కారణాల వల్ల చేయలేదు. ఇదే జాబితాలో "నాయక్" కూడా చేరింది. వి.వి. వినాయక్ దర్శకత్వంలో తెరకెక్కిన "నాయక్" కథను మొదట ప్రభాస్‌కి వినిపించారని తెలుస్తుంది. కానీ ఆయన అప్పట్లో మిర్చి సినిమా షూటింగ్‌లో బిజీగా ఉండటంతో ఆ ప్రాజెక్ట్ నుంచి తప్పుకున్నారట. అంతకుముందే అదే కథ పవన్ కళ్యాణ్‌కి కూడా చెప్పారట, కానీ ఆయన కూడా పెద్దగా ఆసక్తి చూపించలేదు. చివరికి ఆ స్క్రిప్ట్ రామ్ చరణ్ వద్దకు వెళ్లింది. వినాయక్‌తో కలసి చరణ్ వెంటనే గ్రీన్‌సిగ్నల్ ఇవ్వడంతో "నాయక్" సినిమా రూపుదిద్దుకుంది. ద్విపాత్రాభినయం, మాస్ ఎంటర్‌టైన్‌మెంట్, దేవిశ్రీ ప్రసాద్ సంగీతం కలిసి అద్భుతంగా పనిచేయడంతో "నాయక్" బాక్సాఫీస్ వద్ద భారీ విజయాన్ని సాధించింది. ఇద్దరు స్టార్ హీరోలు తిరస్కరించిన కథ, చివరికి రామ్ చరణ్‌కి ఘన విజయాన్ని అందించడం విశేషమైంది. ఈ చిత్రం చరణ్ కెరీర్‌లోని అత్యంత పెద్ద కమర్షియల్ హిట్లలో ఒకటిగా నిలిచింది. ప్రస్తుతం రామ్ చరణ్ బుచ్చిబాబు సాన దర్శకత్వంలో "పెద్ది" అనే చిత్రాన్ని చేస్తున్నారు. సినీ వర్గాల అంచనా ప్రకారం ఈ సినిమా కూడా చరణ్‌కి మరో భారీ విజయాన్ని తీసుకురాబోతోందని చెప్పవచ్చు.



# ఓటీటీలో ప్రియదర్శి మిత్రమండలి..




హైదరాబాద్, నవంబర్ 5 :మనగళం : టాలీవుడ్‌లో దీపావళికి విడుదలైన చిత్రాల్లో ఒకటి మిత్రమండలి. ప్రియదర్శి, రాగ్ మయూర్, ప్రసాద్ బెహరా, విష్ణు ఓయ్ లీడ్ రోల్స్‌లో నటించిన ఈ చిత్రంలో సోషల్ మీడియా ఇన్‌ఫ్లూయెన్సర్ నిహారిక ఎన్‌ఎం హీరోయిన్‌గా టాలీవుడ్ ఎంట్రీ ఇచ్చిందివిజయేందర్ ఎస్ దర్శకత్వం వహించిన ఈ మూవీ కామెడీ డ్రామా నేపథ్యంలో రాగా.. థియేటర్లలో ఆశించిన స్థాయిలో ప్రేక్షకులను ఆకట్టుకోలేకపోయింది. మిత్రమండలి ఇక డిజిటల్ ప్లాట్‌ఫాంలో తన లక్‌ను పరీక్షించుకునేందుకు రెడీ అయింది. మిత్రమండలి పాపులర్ ఓటీటీ ప్లాట్‌ఫాం అమెజాన్ ప్రైం వీడియోలో ప్రీమియర్ కానుంది. ఈ మూవీ నవంబర్ 6 నుంచి స్ట్రీమింగ్ కానున్నట్టు అమెజాన్ ప్రైం వీడియో ప్రకటించింది. అయితే కేవలం తెలుగులో మాత్రమే అందుబాటులో ఉండనుంది. ఈ చిత్రానికి ఓటీటీ మూవీ లవర్స్ నుంచి ఎలాంటి స్పందన వస్తుందనేది చూడాలి. మిత్రమండలి మూవీని బన్నీ వాస్ సమర్పణలో బీవీ వర్క్స్ బ్యానర్‌పై కల్యాణ్ మంథిన, భాను ప్రతాప, డాక్టర్ విజేందర్ రెడ్డి తీగల సంయుక్తంగా నిర్మించారు. ఆర్ఆర్ ధృవన్ సంగీతం అందించారు.

# సుధీర్ బాబు 'జటాధర' నుంచి కొత్త ట్రైలర్

హైదరాబాద్, నవంబర్ 5 :మనగళం : నటుడు సుధీర్ బాబు ప్రధాన పాత్రల్లో నటిస్తున్న తాజా చిత్రం 'జటాధర' . ఈ సినిమాకు వెంకట్ కళ్యాణ్ %ద% అభిషేక్ జైస్వాల్ సంయుక్తంగా దర్శకత్వం వహిస్తుండగా.. వెంకట్ కళ్యాణ్ కథనందిస్తున్నాడు.




తెలుగు, హిందీ బైలింగ్యువల్ ప్రాజెక్ట్‌గా ఈ సినిమా రాబోతుంది. ఈ సినిమాలో బాలీవుడ్ బ్యూటీ సోనాక్షి సిన్హా కీలక పాత్రలో నటించబోతుంది. నవంబర్ 07న ప్రేక్షకుల ముందుకు రాబోతున్న ఈ చిత్రం విడుదలకు సంబంధించిన అన్ని పనులను పూర్తి చేసుకుంటుంది. ఇప్పటికే ఈ సినిమా నుంచి టీజర్‌తో పాటు ట్రైలర్‌లను విడుదల చేసిన చిత్రయూనిట్ తాజాగా కొత్తగా రిలీజ్ ట్రైలర్‌ను వదిలింది. మైథాలాజికల్, సూపర్ న్యాచురల్ థ్రిల్లర్‌గా రాబోతున్న ఈ ట్రైలర్ ప్రస్తుతం ప్రేక్షకులను ఆకట్టుకుంటుంది. రైన్ అంజలి, శిల్పా శిరోద్కర్ కీలక పాత్రల్లో నటిస్తుండగా.. జీ స్టూడియో సమర్పణలో ఉమేశ్ కె.ఆర్.భన్సాల్, ప్రేరణ అరోరా సంయుక్తంగా నిర్మిస్తున్నారు.

# ఖిలాడి భామతో వన్స్‌మోర్..

హైదరాబాద్, నవంబర్ 5 : మనగళం :
రవితేజ బ్యాక్ టు బ్యాక్ సినిమాలతో అభిమానులకు ఫుల్ మీల్స్ లాంటి పసందైన వినోదాన్ని అందించేందుకు రెడీ అవుతున్నాడని తెలిసిందే. ఇప్పటికే విడుదలైన మాస్ జాతర బాక్సాఫీస్ వద్ద పాజిటివ్ టాక్ తెచ్చుకుంది. ప్రస్తుతం కిశోర్ తిరుమల దర్శకత్వంలో రవితేజ నటిస్తోన్న చిత్రం %=%76. అమిగోస్ ఫేం ఆషికా రంగనాథ్ ఫీమేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది.ఇటీవలే




స్పెయిన్‌లో షూటింగ్ కొనసాగుతున్నట్టు తెలియజేస్తూ రవితేజ టీం రిలీజ్ చేసిన స్టిల్స్ నెట్టింట వైరల్ అవుతున్నాయి. స్పెయిన్‌లో సాంగ్ షూట్ పూర్తి చేసినట్టు ఇన్‌స్టాగ్రామ్‌లో షేర్ చేసింది రవితేజ టీం. తాజాగా ఈ సినిమాకు సంబంధించిన మరో ఆసక్తికర వార్త బయటకు వచ్చింది. ఈ మూవీలో ఖిలాడి ఫేం డింపుల్ హయతి కూడా నటిస్తోంది. లొకేషన్‌లో రవితేజతో దిగిన సెల్ఫీని షేర్ చేస్తూ.. చార్ట్ బస్టర్ అంటూ ఇన్‌స్టాగ్రామ్ స్టోరీస్‌లో ఈ విషయాన్ని షేర్ చేసింది డింపుల్ హయతి. ఈ సాంగ్ షూట్ హైదరాబాద్‌లో కొనసాగుతోంది. ఎస్ఎల్‌వీ సినిమాస్ బ్యానర్‌పై సుధాకర్ చెరుకూరి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఇంకా టైటిల్ ఖరారు కాని ఈ ప్రాజెక్టు 2026 సంక్రాంతి కానుకగా విడుదల కానుంది.

మా కలం.. మీ గళం..
మన గళం
దిన పత్రిక
క్రీడా
శుక్రవారం
07 - 11 - 2025


# భారత్‌కు భలే చాన్స్



న్యూఢిల్లీ, నవంబర్ 6, మనగళం : ఆస్ట్రేలియాతో టీ20 సిరీస్‌లో తిరుగులేని ఆధిక్యం దక్కించుకొనేందుకు భారత్‌కు అద్భుత అవకాశం. ఐదు టీ20ల సిరీస్ 1-1తో సమమైన నేపథ్యంలో గురువారం జరిగే నాలుగో మ్యాచ్‌లో గెలిచి టీమిండియా సిరీస్ కోల్పోని స్థితిలో నిలవాలనుకొంటోంది. ఓపెనర్ ట్రావిస్ హెడ్, పేసర్ హాజెల్‌వుడ్ సిరీసకు దూరమైన నేపథ్యంలో కంగారూల పనిపట్టడానికి సూర్యకుమార్ సేనకు ఇదో మంచి చాన్స్. అయితే, మూడో టీ20లో విజయంతో జోష్ మీదున్న భారత్‌కు ఓపెనర్ శుభ్‌మన్ గిల్ వరుస వైఫల్యాలు ఆందోళనకు గురి చేస్తున్నాయి. గత ఆరు మ్యాచ్‌ల్లో గిల్ ఒక్క అర్ధ శతకం కూడా సాధించలేదు. ఫుల్లర్ డెలివరీలు ఆడేందుకు గిల్ ఇబ్బంది పడుతున్నాడు. వికెట్ల ముందు దొరికిపోవడం అతడి ప్రధాన బలహీనతగా మారింది. మరోవైపు అభిషేక్ శర్మ తనదైన శైలిలో అదరగొడుతున్నాడు. గిల్ అతడికి ఏమాత్రం సరితూగడం లేదు. కెప్టెన్ సూర్యకుమార్ మెరుగ్గానే ఆరంభిస్తున్నా..భారీస్కోర్లు చేయడంలో విఫలమవుతున్నాడు. తిలక్ వర్మ, సుందర్ నమ్మదగ్గ ప్లేయర్లుగా ఎదుగుతున్నారు. ఈ మ్యాచ్‌కు కూడా శాంసన్ స్థానంలో జితేశ్ శర్మకు కీపింగ్ బాధ్యతలు అప్పగించే చాన్సులున్నాయి. ఆల్‌రౌండర్ శివం దూబేతోపాటు అర్ష్‌దీప్, బుమ్రా పేస్ బౌలింగ్‌ను నడిపించనున్నారు. మరోవైపు కెప్టెన్ మిచెల్ మార్ష్, టిమ్ డేవిడ్ దూకుడైన ఆటపై ఆసీస్ ఎక్కువగా ఆధారపడుతోంది. హెడ్ స్థానంలో మాట్ షార్ట్ ఓపెనర్‌గా బరిలోకి దిగనుండగా.. మ్యాక్స్‌వెల్ జట్టులోకి రావడం సానుకూల పరిణామం. అబాట్ బదులు ద్వార్షుయిసకు చాన్స్ దక్కనుంది.

అతడికి అంతా తెలుసు: మోర్కెల్ టీ20ల్లో అర్ష్‌దీప్ కీలకమైన బౌలర్. కానీ, అతడికి ఈ టూర్‌లో తొలి రెండు మ్యాచ్‌లకు టీమ్‌లో చోటుదక్కలేదు. అయితే, మేనేజ్‌మెంట్ ఉద్దేశమేంటో అర్ష్‌దీపనకు అర్థమయ్యే ఉంటుందని భారత బౌలింగ్ కోచ్ మోర్నీ మోర్కెల్ అన్నాడు. మరో మూడు నెలల్లో జరిగే టీ20 వరల్డ్‌కపను దృష్టిలో ఉంచుకొని టీమిండియా మేనేజ్‌మెంట్ జట్టును సిద్ధం చేస్తోంది. ఇందులో భాగంగా ఉన్న వనరులను పరీక్షిస్తోంది.

జట్లు (అంచనా)

భారత్: అభిషేక్ శర్మ, గిల్, సూర్యకుమార్ (కెప్టెన్), తిలక్ వర్మ, అక్షర్ పటేల్, సుందర్, జితేశ్ శర్మ (వికెట్ కీపర్), దూబే, అర్ష్‌దీప్ సింగ్, వరుణ్ చక్రవర్తి, బుమ్రా.

ఆస్ట్రేలియా: మాట్ షార్ట్, మార్ష్ (కెప్టెన్), ఇంగ్లిస్ (వికెట్ కీపర్), టిమ్ డేవిడ్, మిచ్ ఓవెన్, స్టొయినిస్, మ్యాక్స్‌వెల్, బ్రాట్‌లెట్, బెన్ ద్వార్షుయిస్, నాథన్ ఎల్లీస్, కునేమన్.

# పంత్ వచ్చేశాడు




న్యూఢిల్లీ, నవంబర్ 6 :మనగళం : వికెట్ కీపర్, బ్యాటర్ రిషభ్ పంత్ భారత జట్టులోకి పునరాగమనం చేశాడు. దక్షిణాఫ్రికాతో రెండు టెస్ట్‌ల సిరీస్‌కు బుధవారం ప్రకటించిన 15 మంది సభ్యుల జట్టులో పంత్‌కు చోటు కల్పించారు. అయితే సుదీర్ఘకాలంగా జట్టులోకి రావాలని చూస్తున్న పేసర్ మహ్మద్ షమికి నిరాశే మిగిలింది. ఈ నేపథ్యంలో 35 ఏళ్ల షమి కెరీర్ ముగిసినట్టేనని భావిస్తున్నారు. దక్షిణాఫ్రికాతో తొలి టెస్ట్ 14నుంచి కోల్‌కతాలో జరగనుంది. ఈ టెస్ట్ సిరీసకు ఎన్. జగదీశన్ స్థానంలో పంత్‌కు చోటు దక్కింది. అంతేకాదు రిషభ్‌ను వైస్-కెప్టెన్‌గానూ నియమించారు. భుజం గాయంనుంచి కోలుకున్న బెంగాల్ పేసర్ ఆకాశ్‌దీప కూడా సఫారీలతో టెస్ట్ సిరీసకు జట్టులోకి వచ్చాడు. స్పిన్ విభాగం బాధ్యతలను జడేజా, అక్షర్, కుల్దీప్, సుందర్ పంచుకోనున్నారు. కాగా..బుమ్రా, సిరాజ్, ఆకాశ్‌దీపలతో పేస్ బౌలింగ్ బలంగా ఉంది. భారత టెస్ట్

జట్టు: గిల్ (కెప్టెన్), పంత్ (వైస్-కెప్టెన్), జైస్వాల్, రాహుల్, సాయి సుదర్శన్, పడిక్కళ్, జురెల్, జడేజా, సుందర్, బుమ్రా, అక్షర్, నితీశ్ రెడ్డి, సిరాజ్, కుల్దీప్, ఆకాశ్‌దీప.

భారత్ 'ఎ' కెప్టెన్ తిలక్ వర్మ

దక్షిణాఫ్రికా 'ఎ'తో జరిగే మూడు వన్డేల సిరీస్‌కు భారత్ 'ఎ' జట్టును ఎంపిక చేశారు. ఈ జట్టుకు హైదరాబాద్ బ్యాటర్ తిలక్ వర్మను కెప్టెన్‌గా ప్రకటించారు. ఈ మ్యాచ్‌లు ఈనెల 13, 16, 19 తేదీల్లో రాజ్‌కోట్‌లో జరగనున్నాయి.

షమికి ఇక కష్టమేనా?

ఇటీవల మూడు రంజీ మ్యాచ్‌ల్లో బెంగాల్ తరపున 15 వికెట్లతో రాణించిన పేసర్ షమిని సెలెక్టర్లు జట్టు ఎంపికలో పరిగణనలోకి తీసుకోలేదు. కానీ సుదీర్ఘ స్పెల్స్ వేయాల్సిన టెస్ట్‌లకు అతడి శరీరం సహకరించదేమోనన్న అభిప్రాయంలో సెలెక్టర్లు ఉన్నట్టు తెలిసింది. అలాగే తన ఫిట్‌నెస్ గురించి తాజా సమాచారం తెలియజేయాల్సిన బాధ్యత తనది కాదని ఇటీవల షమి వ్యాఖ్యానించడం ప్రతికూలంగా మారినట్టు భావిస్తున్నారు

# దీప్తి శర్మ 'హనుమాన్ టట్టూ' గురించి అడిగిన ప్రధాని మోదీ..



న్యూఢిల్లీ, నవంబర్ 6 :మనగళం : మహిళల వన్డే వరల్డ్‌కప్ గెలిచిన హర్మన్‌ప్రీత్ నేతృత్వంలోని భారత బృందం బుధవారం ప్రధాని మోదీని ఆయన నివాసంలో కలిసిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా అమ్మాయిలతో ప్రధాని మోదీ ముచ్చటించారు. వారి వద్ద నుంచి అనేక విషయాలను ఆయన రాబట్టారు. ప్లేయర్ ఆఫ్ ద టోర్నమెంట్ అవార్డు గెలిచిన దీప్తి శర్మకు మోదీ ఓ ప్రశ్న వేశారు. సోషల్ మీడియాలో వైరల్ అయిన 'హనుమాన్ టట్టూ' గురించి ఆయన అడిగారు. దానికి దీప్తి శర్మ బదులిస్తూ.. కష్టకాలంలో హనుమాన్‌ను స్మరించనున్నట్లు చెప్పింది. నా మీద నా కన్నా హనుమంతుడి మీద నమ్మకం ఉందని దీప్తి పేర్కొన్నది. కష్టాలు వచ్చినప్పుడు హనుమంతుడిని స్మరిస్తానని చెప్పింది. ఆ టైంలో ఆ సమస్య నుంచి బయటకు వచ్చే ప్రయత్నం చేస్తానని తెలిపింది. ఇన్‌స్టాగ్రామ్ అకౌంట్‌లో జై శ్రీరామ్ అని రాసుకున్నావా అని మోదీ అడిగిన ప్రశ్నకు అవును అని ఆమె బదులిచ్చింది.వరల్డ్ కప్ టోర్నీలో ఓపెనర్ ప్రతీక రావల్ గాయపడ్డ విషయం తెలిసిందే. అయితే మోదీని కలిసేందుకు ఆమె వీల్‌చైర్‌పై వచ్చింది. ఇక జట్టును కలిసిన సమయంలో మోదీ ఆమె వద్దకు వెళ్లి మాట్లాడారు. కోన్ ఐస్‌క్రీం తీసుకువెళ్లి ఆమెకు అందజేశారు.ప్లేయర్లు అందరికీ స్వీట్లు పంచారు మోదీ. ఇష్టమైన స్వీట్లు ఏర్పాటు చేసినట్లు చెప్పారు.

# ఆ ఇద్దరికి హ్యాండిచ్చిన అగార్కర్..

న్యూఢిల్లీ, నవంబర్ 6 :మనగళం :

టీమిండియా స్టార్ వికెట్ కీపర్-బ్యాట్స్ మాన్ రిషబ్ పంత్ ఎట్టకేలకు టెస్ట్ క్రికెట్ లోకి తిరిగి రావడానికి సిద్ధంగా ఉన్నాడు. ఇంగ్లాండ్ పర్యటనలో కాలికి తీవ్రమైన గాయం తర్వాత ఇది అతనికి తొలి అంతర్జాతీయ సిరీస్ అవుతుంది. పంత్ వైస్ కెప్టెన్‌గా కూడా నియమితులవ్వగా, శుభ్‌మాన్ గిల్ జట్టుకు నాయకత్వం వహించనున్నాడు.నవంబర్ 14న కోల్‌కతాలోని ఈడెన్ గార్డెన్స్‌లో భారత్, దక్షిణాఫ్రికా మధ్య ప్రారంభం కానున్న రెండు మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్‌కు భారత జట్టును ప్రకటించారు. బీసీసీఐ ప్రకటించిన జట్టులో సెలెక్టర్లు పెద్దగా మార్పులు చేయలేదు. కానీ, కొంతమంది కీలక ఆటగాళ్ల పునరాగమనం, ఇద్దరు ఆటగాళ్లను మినహాయించడం అందరి దృష్టిని ఆకర్షించింది. చాలా కాలం తర్వాత రిషబ్ పంత్ జట్టులోకి తిరిగి రావడం టీమిండియా అభిమానులకు గుడ్‌న్యూస్‌లా మారింది. ఏ ఆటగాళ్లకు అవకాశం ఇచ్చారో ఇప్పుడు తెలుసుకుందాం.




టెస్ట్ సిరీస్‌కు రిషబ్ పంత్ రీఎంట్రీ..

టీమిండియా స్టార్ వికెట్ కీపర్-బ్యాట్స్ మాన్ రిషబ్ పంత్ ఎట్టకేలకు టెస్ట్ క్రికెట్ లోకి తిరిగి రావడానికి సిద్ధంగా ఉన్నాడు. ఇంగ్లాండ్ పర్యటనలో కాలికి తీవ్రమైన గాయం తర్వాత ఇది అతనికి తొలి అంతర్జాతీయ సిరీస్ అవుతుంది. పంత్ వైస్ కెప్టెన్‌గా కూడా నియమితులవ్వగా, శుభ్‌మాన్ గిల్ జట్టుకు నాయకత్వం వహించనున్నాడు. పంత్ పునరాగమనం జట్టు బ్యాటింగ్, వికెట్ కీపింగ్ రెండింటినీ బలోపేతం చేసింది.గాయం నుంచి కోలుకున్న తర్వాత, దక్షిణాఫ్రికా ఏతో జరిగిన అనధికారిక టెస్ట్‌లో అతను అద్భుతంగా రాణించాడు. రెండవ ఇన్నింగ్స్‌లో 90 పరుగులు చేశాడు. ఈ ప్రదర్శన ఆధారంగా, సెలెక్టర్లు అతన్ని ప్రధాన జట్టులో చేర్చారు.ధ్రువ్ జురెల్ గత కొన్ని నెలలుగా వికెట్ కీపింగ్ బాధ్యతను నిర్వహిస్తున్నాడు. కానీ, ఇప్పుడు పంత్ సమక్షంలో, అతను బ్యాట్స్‌మన్‌గా జట్టులో భాగం కానున్నాడు.

శుభ్‌మాన్ గిల్ నాయకత్వంలో బరిలోకి..

శుభ్‌మన్ గిల్ మరోసారి టెస్ట్ కెప్టెన్‌గా నియమితులయ్యాడు. అతని నాయకత్వంలో, భారత జట్టు ఇంగ్లాండ్‌తో జరిగిన ఐదు మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్‌ను 2-2తో డ్రా చేసుకుంది. తరువాత స్వదేశంలో వెస్టిండీస్‌ను 2-0తో క్లీన్ స్వీప్ చేసింది. గిల్ నాయకత్వంలో, జట్టు టెస్ట్‌లలో అసాధారణంగా రాణించింది. అనుభవం, యువత ఉత్సాహాన్ని సంపూర్ణంగా కలిపింది. ఇది కాకుండా, యశస్వి జైస్వాల్, కేఎల్ రాహుల్ ఓపెనింగ్ బాధ్యతలను స్వీకరిస్తారు. మిడిల్ ఆర్డర్‌లో, కెప్టెన్ గిల్, సాయి సుదర్శన్, దేవదత్ పడిక్కల్, వైస్ కెప్టెన్ రిషబ్ పంత్ జట్టు బ్యాటింగ్‌ను బలోపేతం చేయనున్నారు. భారత జట్టు ఎల్లప్పుడూ స్వదేశీ పరిస్థితులలో బలంగా ఉందని నిరూపితమైంది. కోల్‌కతా స్పిన్-స్నేహపూర్వక పిచ్‌పై జట్టు కలయిక సంపూర్ణ సమతుల్యతతో కనిపిస్తుంది.

గత టెస్ట్ సిరీస్ నుంచి కేవలం రెండు మార్పులు..

గత టెస్ట్ సిరీస్‌తో పోలిస్తే ఈసారి సెలెక్టర్లు రెండు మార్పులు మాత్రమే చేశారు. రిషబ్ పంత్ ఎన్. జగదీసన్ స్థానంలో జట్టులోకి తిరిగి వచ్చాడు. గాయం కారణంగా పంత్ గత కొన్ని నెలలుగా ఆటకు దూరంగా ఉన్నాడు. కానీ, ఇప్పుడు పూర్తిగా ఫిట్‌గా ఉన్నాడు.ఇంతలో, ఫాస్ట్ బౌలర్ ప్రసిద్ధ్ కృష్ణ స్థానంలో ఆకాష్‌దీప్‌ను జట్టులోకి తీసుకున్నారు. ఆకాష్‌దీప్ దేశీయ స్థాయిలో నిలకడగా రాణించాడు. సెలెక్టర్లు అతనికి మరో అవకాశం ఇచ్చారు. ఈ రెండు మార్పులు మినహా, మిగిలిన జట్టు వెస్టిండీస్‌పై ఆడిన జట్టు మాదిరిగానే ఉంది.

బౌలింగ్ విభాగంలో పరిమిత మార్పులు..

బౌలింగ్ దాడిలో సెలెక్టర్లు చాలా తక్కువ ప్రయోగాలు చేశారు. ఆకాశ్‌దీప్‌ను జట్టులోకి తీసుకున్నారు. ప్రసిద్ధ్ కృష్ణను జట్టులోకి తీసుకున్నారు. దేశవాళీ క్రికెట్‌లో, ఇండియా ఏ జట్టులో ఆకాశ్‌దీప్ అద్భుతమైన ప్రదర్శనలు అతనికి మరో అవకాశాన్ని తెచ్చిపెట్టాయి.ఫాస్ట్ బౌలింగ్ విభాగానికి జస్ప్రీత్ బుమ్రా, మహమ్మద్ సిరాజ్, ఆకాశ్‌దీప్ సింగ్ నాయకత్వం వహిస్తారు. స్పిన్ విభాగంలో రవీంద్ర జడేజా, అక్షర్ పటేల్, వాషింగ్టన్ సుందర్, కుల్దీప్ యాదవ్‌లు ఉంటారు. ఈ నలుగురి ఉనికి భారత జట్టుకు పిచ్ పరిస్థితులను బట్టి తగినంత ఎంపికలను అందిస్తుంది. నితీష్ కుమార్ రెడ్డిని కూడా ఫాస్ట్ బౌలింగ్ ఆల్ రౌండర్‌గా నిలుపుకున్నారు. బుమ్రా, సిరాజ్ జంట ఈ సిరీస్‌లో మరోసారి భారత పేస్ అటాక్‌కు వెన్నెముకగా నిలుస్తారు

దక్షిణాఫ్రికాతో జరిగే టెస్ట్ మ్యాచ్‌లకు భారత జట్టు..

శుభమన్ గిల్ (కెప్టెన్), రిషబ్ పంత్ (వైస్ కెప్టెన్), యశస్వి జైస్వాల్, కేఎల్ రాహుల్, సాయి సుదర్శన్, దేవదత్ పడిక్కల్, ధ్రువ్ జురెల్, రవీంద్ర జడేజా, వాషింగ్టన్ సుందర్, జస్ప్రీత్ బుమ్రా, అక్షర్ పటేల్, నితీష్ కుమార్ రెడ్డి, మహ్మద్ సిరాజ్, కుల్‌దీప్ యాదవ్, ఆకాశ్ దీప్.

# అమ్మకానికి ఆర్సీబీ..



న్యూఢిల్లీ, నవంబర్ 6 :మనగళం : ఇండియన్ ప్రీమియర్ లీగ్‌తో పాటు వుమెన్స్ ప్రీమియర్ లీగ్ విజేతలైన రాయల్ ఛాలెంజర్స్ బెంగుళూరు ఫ్రాంచైజీని అమ్మకానికి పెట్టినట్లు తెలుస్తోంది. ఆ రెండు ఫ్రాంచైజీలకు చెందిన ఓనర్ కంపెనీ డియాజియో.. అమ్మకానికి చెందిన ప్రాసెస్‌ను మొదలుపెట్టింది. వచ్చే ఏడాది మార్చి 31వ తేదీ వరకు ఆ ప్రక్రియ పూర్తి అవుతుందని కూడా ఆ కంపెనీ విశ్వాసాన్ని వ్యక్తం చేసింది. ఐపీఎల్, డబ్ల్యూపీఎల్ ఫ్రాంచైజీల అమ్మకానికి చెందిన విషయాన్ని బుధవారం బాంబే స్టాక్ ఎక్స్‌చేంజ్‌కు వెల్లించారు.రాయల్ ఛాలెంజర్స్ స్పోర్ట్స్ సంస్థలో వ్యూహాత్మక పెట్టుబడులకు చెందిన సమీక్ష జరుగుతున్నట్లు డియాజియో సంస్థ పేర్కొన్నది. ఆర్సీబీ లో ప్రస్తుతం యునైటెడ్ స్పిరిట్స్ కంపెనీ పెట్టుబడులు ఉన్నాయి. పెట్టుబడుల కోసం ఆర్సీబీని అమ్మే ప్రక్రియ మొత్తం 2026, మార్చి 31వ తేదీ వరకు ముగుస్తుందని అధికారులు చెబుతున్నారు. సెక్యూర్టీస్ అండ్ ఎక్స్‌చేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియాలోని రెగ్యులేషన్ 30 ప్రకారం స్టాక్ ఎక్స్‌చేంజ్‌కు లేఖ రాసినట్లు డియాజియో, యూఎస్ఎల్ పేర్కొన్నాయి.

ఆర్సీబీ ఫ్రాంచైజీని కొనుగోలు చేసేందుకు పలు కంపెనీలు ఆసక్తిగా ఉన్నట్లు కూడా తెలుస్తోంది. ప్రైవేట్ ఇన్వెస్ట్‌మెంట్ కంపెనీలైన అదానీ గ్రూపు, జీఎస్‌డబ్ల్యూ జిందాల్ గ్రూపు, ఆదార్ పూనావాలాకు చెందిన సీరం ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇండియా, ఢిల్లీలోని రవి జైపురియాకు చెందిన దేవయాని ఇంటర్నేషనల్ గ్రూపు ఆసక్తిగా ఉన్నట్లు తెలుస్తోంది.

Editor, Printed, Published and Owned by S. T. KHALEEL BASHA. H.NO. 46-156-E2, BUDHAVAR PETA, KURNOOL DIST. A.P. - 518004.
PRINTED AT G.K PUBLICATIONS, BANDIMETTA STREET, KURNOOL DIST. AP- 518004, RNI : APTEL/ 2017/74310